
# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 24 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 297/ పేజీలు : 8 / వెల : రూ.5/-



3rd ANNIVERSARY
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక

అల్పపీడనం ఎఫెక్ట్..



## మహారాష్ట్ర పట్టం.. మహా'యుక్తి'కే..

- పడిలేచిన కమలం.. అధికారం నిలబెట్టుకొన్న మహాయుతి..!
- పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే సర్కారుకు షాకిచ్చిన రాష్ట్రాల్లో మహారాష్ట్ర ఒకట
- ఆరు నెలలు తిరగక ముందే అక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి బలంగా పుంజుకొంది
- ముఖ్యంగా మహిళ, ఓబీసీ, రైతుల అండతో అధికారాన్ని నిలుపుకొంది
- లోక్‌సభ ఎన్నికల్లో వ్యతిరేకతను అధిగమించి మరోసారి అధికారం చేపట్టబోతోంది
- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని మహాయుతి సర్కారు పట్టు నిలుపుకొంది

2లో

పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్డీయే సర్కారుకు షాకిచ్చిన రాష్ట్రాల్లో మహారాష్ట్ర ఒకటి. ఆరు నెలలు తిరగక ముందే అక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ కూటమి బలంగా పుంజుకొంది. విజయమే పరమావధిగా 'మహాయుతి' ప్రదర్శించిన శక్తి'యుక్తు'లు కూటమికి విజయాన్ని కట్టబెట్టాయి. ముఖ్యంగా మహిళ, ఓబీసీ, రైతుల అండతో అధికారాన్ని నిలుపుకొంది. లోక్‌సభ ఎన్నికల్లో వ్యతిరేకతను అధిగమించి మరోసారి అధికారం చేపట్టబోతోంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని మహాయుతి సర్కారు పట్టు నిలుపుకొంది. 2019 నుంచి

## త్వరలో ఆర్టీసీలో 7వేల ఉద్యోగాల భర్తీకి...

# నోటిఫికేషన్!!

### ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు

- ఏపీఎస్ ఆర్టీసీలో 7 వేల ఉద్యోగాలకు పైగా భర్తీకి త్వరలో చర్యలు తీసుకుంటాం
- పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా విద్యుత్తు బస్సులు కొనుగోలు చేయనున్నాం
- అందిన సమాచారం మేరకు ఆర్టీసీలో మొత్తం 7,545 పోస్టులు భర్తీ చేసేందుకు సిద్ధం
- ఇప్పటికే ఆర్టీసీలో ఉన్న ఖాళీలపై వివరాలను ప్రభుత్వానికి సమర్పించింది
- 18 కేటగిరిల్లో 7,545 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు నివేదికలో వెల్లడించింది
- రైల్వే ఏఎల్‌పీ ఎగ్జామ్ అడ్మిట్‌కార్డులు విడుదల.. నవంబర్ 25 నుంచి పరీక్షలు..

2లో

ఏపీఎస్ ఆర్టీసీ త్వరలోనే దాదాపు 7 వేలకు పైగా ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు RTC ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తాజాగా ఓ కార్యక్రమంలో వెల్లడించారు..

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (ఏపీఎస్ఆర్టీసీ)లో భారీగా ఉద్యోగాల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఏపీఎస్ ఆర్టీసీలో 7 వేల ఉద్యోగాలకు పైగా భర్తీకి త్వరలో చర్యలు




తీసుకుంటామని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు తాజాగా తెలిపారు. ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఛైర్మన్‌గా సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి నవంబరు 21న బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఉద్యోగాల భర్తీపై సమాచారాన్ని వెల్లడించారు. అలాగే పర్యావరణానికి అనుకూలంగా ఉండేలా విద్యుత్తు బస్సులు కొనుగోలు చేయనున్నామని వెల్లడించారు. అందిన సమాచారం మేరకు ఆర్టీసీలో మొత్తం 7,545 పోస్టులు భర్తీ చేసేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే

## 'మహా' ఎన్నికల ఫలితాలపై చంద్రబాబు హర్షం..

# అమిత్‌షాకు ఫోన్

- ఘన విజయం దిశగా దూసుకెళ్తున్న మహాయుతి కూటమికి ఆయన శుభాకాంక్షలు
- ఎన్నికల్లో ప్రజలు అపూర్వ విజయం కట్టబెడుతున్నారంటూ శుభాకాంక్షలు
- మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి భారీ విజయం దిశగా వెళ్తోంది
- ఇప్పటి వరకు వెల్లడైన ఫలితాల ప్రకారం ఆ కూటమి 215 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది
- ఎంవీఏ కూటమి కేవలం 60 స్థానాల్లోనే ముందంజలో ఉంది
- మహాయుతి కూటమి అధికారంలోకి రావడం ఖాయం కావడంతో చంద్రబాబు శుభాకాంక్షలు

**అమరావతి:** మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై ఏపీ సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఘన విజయం దిశగా దూసుకెళ్తున్న మహాయుతి కూటమికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా, మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిందే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు ఆయన ఫోన్ చేశారు. ఎన్నికల్లో ప్రజలు అపూర్వ విజయం కట్టబెడుతున్నారంటూ శుభాకాంక్షలు చెప్పారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో మహాయుతి కూటమి భారీ విజయం దిశగా వెళ్తోంది. ఇప్పటి వరకు వెల్లడైన ఫలితాల ప్రకారం ఆ కూటమి 215 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఎంవీఏ కూటమి కేవలం 60 స్థానాల్లోనే



ముందంజలో ఉంది. మహాయుతి కూటమి అధికారంలోకి రావడం ఖాయం కావడంతో చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.

..2వ పేజీలో

## వైకాపాకు మరో షాక్..!!



ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా



ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేశారు. అయితే, బడ్జెట్‌పై చర్చలో భాగంగా.. అసెంబ్లీ సమావేశాల ఆఖరి రోజు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు..

# స్వర్ణాంధ్రప్రదేశే..లక్ష్యం..!!

### ఏపీలో నెక్స్ట్ సీఎం ఎవరో చెప్పేసిన చంద్రబాబు నాయుడు..

- అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు... ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేశారు
- స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర -2047 డాక్యుమెంట్‌ను వివరించారు
- ఇందులో విజన్ 2027 కూడా ప్రకటించారు.. అంటే 2027 నాటికి అమరావతి ఎలా ఉండబోతోంది
- పోలవరం నిర్మాణం పరిస్థితి ఏంటనే దానిపై క్లియర్ కట్ ప్రజెంటేషన్ ఇచ్చారు సీఎం చంద్రబాబు..
- డిసెంబర్ నుంచి అమరావతి పనులు పరుగులు పెట్టనున్నాయి.. మూడేళ్లలో అమరావతికి కచ్చితమైన రూపురేఖలు
- 6, 9, 12, 30నెలల చొప్పున భవనాల నిర్మాణాలకు డెడ్‌లైన్...మూడేళ్లలో 50వేల కోట్ల ఖర్చుకు సిద్ధంగా ఉన్నాం
- పోలవరం కూడా 2027నాటికే పూర్తి, జాతికి అంకితం చేస్తాం..
- సభలో విజన్ 2047తోపాటే 2027లక్ష్యాలను సీఎం చంద్రబాబు వివరించారు
- వచ్చే ఎన్నికల గురించి, సీఎం ఎవరు ఉంటారన్నదానిపై కూడా క్లారిటీ ఇచ్చారు..
- ఐదోసారి కూడా ముఖ్యమంత్రిగా వస్తానంటూ చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు..
- ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు 4.0 వెర్షన్ ఇప్పుడే మొదలైందన్న చంద్రబాబు..
- మంచి చేసే వారిని ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తారన్న చంద్రబాబు..
- వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నినాదంతో తమ ప్రభుత్వం పనిచేస్తోంది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేశారు. అయితే, బడ్జెట్‌పై చర్చలో భాగంగా.. అసెంబ్లీ సమావేశాల ఆఖరి రోజు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసెంబ్లీలో సుదీర్ఘ ప్రసంగం చేసిన చంద్రబాబు.. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా స్వర్ణాంధ్ర -2047 డాక్యుమెంట్‌ను వివరించారు. ఇందులో విజన్ 2027 కూడా ప్రకటించారు. అంటే 2027 నాటికి అమరావతి ఎలా ఉండబోతోంది. పోలవరం నిర్మాణం పరిస్థితి ఏంటనే దానిపై క్లియర్ కట్ ప్రజెంటేషన్ ఇచ్చారు సీఎం చంద్రబాబు.. అంతేకాకుండా.. డిసెంబర్ నుంచి అమరావతి పనులు పరుగులు పెట్టనున్నాయని.. మూడేళ్లలో అమరావతికి కచ్చితమైన రూపురేఖలు ఇస్తామన్నారు. 6, 9, 12, 30నెలల చొప్పున భవనాల నిర్మాణాలకు డెడ్‌లైన్స్‌తో పాటు.. మూడేళ్లలో 50వేల కోట్ల ఖర్చుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. పోలవరం కూడా 2027నాటికే పూర్తి, జాతికి అంకితం చేస్తామని.. సభలో విజన్ 2047తోపాటే 2027లక్ష్యాలను సీఎం చంద్రబాబు వివరించారు.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. వచ్చే ఎన్నికల గురించి, సీఎం ఎవరు ఉంటారన్నదానిపై కూడా క్లారిటీ ఇచ్చారు.. ఐదోసారి కూడా ముఖ్యమంత్రిగా వస్తానంటూ చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. అంటే.. వచ్చే సారి కూడా తానే ముఖ్యమంత్రి అంటూ చెప్పకనే చెప్పారు.. సీఎం చంద్రబాబు.. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు 4.0 వెర్షన్ ఇప్పుడే మొదలైందన్న చంద్రబాబు.. ఐదోసారి కూడా తానే ముఖ్యమంత్రిగా వస్తానంటూ ధీమా వ్యక్తంచేశారు. మంచి చేసే వారిని ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తారన్న చంద్రబాబు.. కొన్ని రాష్ట్రాలలో ఒకే పార్టీ 30 ఏళ్లు పాలించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నినాదంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందని.. టీమ్ లీడర్‌గా తాను పనిచేస్తానని.. మిగతా సభ్యులు కూడా ఇందుకోసం కృషి చేయాలంటూ సీఎం చంద్రబాబు సూచించారు. ఎమ్మెల్యేలంతా.. తమ తమ నియోజకవర్గ పరిధిలోనూ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలని సూచించారు.

సూర్య



# మహారాష్ట్ర పట్టం.. మహా'యుక్తి'కే..

(మొదటిపేజి తరువాయి)
ముగ్గురు ముఖ్యమంత్రులు, నలుగురు డిప్యూటీ సీఎంలను చూసిన ఈ రాష్ట్ర ఎన్నికలు హోరాహోరీగా జరిగాయి. ఓబీసీ ఓట్ల సమీకరణ, ఆకర్షణీయమైన పథకాలు, మహిళల ఓట్లు విజయంలో కీలక భూమిక పోషించాయి. భాజపా, శివసేన శిందే, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ.. ఇలా మూడు పార్టీలు మెరుగైన ప్రదర్శన చేయడం కూటమి విజయానికి దోహదం చేశాయి.

**ఓబీసీల భయాలు..** ఈ ఎన్నికలను అత్యధికంగా ప్రభావితం చేసిన అంశం ఓబీసీ సమీకరణ. కీలకమైన మరాఠా ఓటర్లు మహావికాస్ అఘాడీలోని కాంగ్రెస్ వైపు కొంత మొగ్గు చూపుతున్నట్లు గ్రహించిన కమల బృందం తన వ్యూహానికి పదును పెట్టింది. మరాఠా వంటి బలమైన వర్గం కాకుండా ఉన్న ఇతరత్రా వర్గాలన్నింటినీ భాజపా ఏకీకృతం చేసింది. ముఖ్యంగా ఓబీసీ ఓట్ల పైనే ప్రధానంగా దృష్టి పెట్టింది. భాజపా ఈ రాష్ట్రంలో 90ల నుంచే వీరిని తమ వైపు ఆకర్షించడానికి యత్నాలు మొదలుపెట్టింది. ముఖ్యంగా మాలి, ధంగర్, వంజరి వర్గాలు కమలనాథులకు అండగా ఉన్నాయి. మరాఠాలకు ఓబీసీ రిజర్వేషన్లు ప్రకటిస్తే తమ వాటా తగ్గుతుందని చాలా జాతుల్లో భయాలున్నాయి. వాటిని కమలం పార్టీ ఓట్లుగా మలుచుకుంది. మరోవైపు మహావికాస్ అఘాడీ మాత్రం పూర్తిగా మరాఠా రిజర్వేషన్ల అంశంపైనే ఆధారపడింది. అధికారంలోకి వస్తే వారికి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. చిత్రం ఏంటంటే, మరాఠా వర్గానికి ఏక్‌నాథ్ శిందే అక్కడ ముఖ్యమంత్రిగా ఉన్నారు. 'మహాయుతి' ముఖ్య నేతగా పేరొందారు. దాంతో మహావికాస్ అఘాడీ ఆశించిన స్థాయిలో పెద్ద ఎత్తున మరాఠా ఓట్లు వాళ్లకి పడలేదు.

**భాజపా-కాంగ్రెస్ ముఖాముఖి పోరు..** ఈసారి ప్రధాన పార్టీలైన భాజపా- కాంగ్రెస్ 76 సీట్లలో ముఖాముఖి తలపడ్డాయి. గత కొన్నేళ్లుగా పలుచోట్ల జరిగిన ఇలాంటి పోరులో హస్తం పార్టీ పక్షాన సానుకూల ఫలితాలు వచ్చిన సందర్భాలు అతి తక్కువ. ఈసారి ఫలితాలను జాగ్రత్తగా గమనిస్తే.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 44 సీట్లను గెలుచుకోగా.. ఈసారి ఆ సంఖ్య గణనీయంగా పడిపోయింది. ఆ మేరకు భాజపాకు సీట్ల సంఖ్యలో పెరుగుదల కనిపించింది.

**అధికార ద్వారం విదర్భలో పుంజుకొని..** మహారాష్ట్ర రాజకీయాల్లో 11 జిల్లాలున్న విదర్భలో విజయాన్ని అధికారానికి ద్వారంగా భావిస్తారు. ఇక్కడ 62 స్థానాలున్నాయి. కొన్నేళ్లుగా ఇక్కడ భాజపా ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. కానీ, 2019లో కొంత మెజార్టీ తగ్గింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడ భాజపా తీవ్రంగా దెబ్బతింది. ఫలితంగా మహావికాస్ అఘాడీ 10 మంది ఎంపీలను దక్కించుకొంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమదే హవా అనుకుంది. కానీ ప్రచారం మొదలయ్యాక, ఎన్నికల దగ్గర పడ్డాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ముఖాముఖి తలపడ్డ స్థానాల్లో దాదాపు 40 సీట్లలో మహాయుతి విజయం సాధించింది. ఈ ప్రాంతం వ్యవసాయాధారితమైంది. పత్తి, సోయాబీన్ ప్రధాన పంటలు. కాంగ్రెస్ ఇక్కడి వారిని ఆకట్టుకొనేందుకు చేసిన ప్రచారం అంతగా ఫలితం చూపలేదు. సోయా రైతులకు రూ.7,000 మద్దతు ధర ఇస్తామని చెప్పినా ఫలితం రాలేదు. విదర్భ ప్రాంతంలోని నాగ్‌పుర్‌లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం ఉంది. ఆ సంస్థ ప్రభావం అక్కడా, ఆ చుట్టుపక్కల ప్రాంతాలపై బలంగా పనిచేసింది. గత ఎన్నికల్లో కమలం విషయంలో ఆర్‌ఎస్‌ఎస్ కాస్త కినుక వహించిందన్న ప్రచారం జరిగింది. ఈసారి మాత్రం వారి మద్దతు మహాయుతికి బాగా లభించినట్లు చెబుతున్నారు.

**మహిళల ఓట్లు కమలం పక్షాన..** రాష్ట్రంలోని మహిళా ఓట్లను 'లడ్కీ బెహన్ పథకం' కూడగట్టింది. రూ.1,500 నేరుగా వారి ఖాతాల్లో వేయడంతో లబ్ధిదారులు 'మహాయుతి' వైపు నిలిచారు. ఈసారి ఆ మొత్తాన్ని రూ.2,100 చేస్తామని కూటమి హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పోటీగా రూ.3,000 ఇస్తామని పేర్కొంది. అయినా ఓటర్లు భాజపా కూటమికే పట్టం కట్టారు. ఈ పథకం వల్ల అత్యధిక ప్రయోజనం పొందిన పుణె, థానే, నాసిక్, నాగ్‌పుర్, షోలాపుర్ జిల్లాల్లో మహిళల ఓటింగ్ పోటెత్తడం భాజపాకు బాగా కలిసొచ్చింది.

**రైతులను ఆకట్టుకొన్న మహాయుతి..** మహాయుతి కూటమి రైతులకు ఇప్పటికే కిసాన్ సమ్మాన్ యోజన పథకం కింద ఇస్తున్న రూ.12,000లని రూ.15,000కు పెంచుతామని హామీ ఇచ్చింది. దీంతోపాటు కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ)కు అనుబంధంగా రేట్లలో తేడాను 20శాతం వరకు కవర్ చేసేలా ధరల మద్దతు పథకాన్ని తెస్తామని హామీ ఇచ్చింది. బీద రైతులకు మేలు జరిగేలా అక్షయ అన్నయోజన స్కీమ్‌ను ప్రవేశపెడతామంది. దీనిలో బియ్యం, జొన్నలు, శనగ నూనె, ఉప్పు, పంచదార, పసుపు, ఆవాలు, కారం వంటివి ప్రతినెలా ఇస్తామని పేర్కొంది. వీటితో పాటూ నదుల మళ్లింపు చేపట్టి పొలాలకు నీరు అందిస్తామని ప్రకటించింది. ఇవన్నీ అన్నదాతలను ప్రభావితం చేశాయి. మహారాష్ట్రలో ఉల్లిని ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంటారు. ఉల్లిపై ఆంక్షలు విధించడంపై కొంతకాలంగా ఉల్లి రైతులు గుర్రుగా ఉన్నారు. పలు చోట్ల రోడ్లెక్కిన సందర్భాలూ ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా కూటమిపై ఆ ప్రభావం పడింది. ముఖ్యంగా నాసిక్ ప్రాంతంలో తాము ఉల్లి రైతుల ఆగ్రహాన్ని చవిచూసినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే స్వయంగా ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు తొలగించడం గమనార్హం. కమల కూటమిపై రైతుల్లో ఉన్న అసంతృప్తిని ఈ చర్యతో చల్లార్చగలిగారు.

**ఓట్ల బదలాయింపు సజావుగా..** మహాయుతిలో ఓట్ల బదలాయింపు సజావుగా సాగినట్లు ఫలితాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు మహావికాస్ అఘాడీలో సీట్ల సర్దుబాటు వేళ తలెత్తిన విభేదాలు ఎన్నికలపై ప్రతికూల ప్రభావం చూపాయి. కాంగ్రెస్ నిర్ణయాలకు దిల్లీ అనుమతులుండాలంటూ సంజయ్ రౌత్ విమర్శించడం, దీనికి హస్తం నేత నానా పటోలే స్పందన వంటివి ఇరు పార్టీల ఓటర్లను ఏకం కాకుండా చేశాయి. అఘాడీ కూటమిని నష్టపర్చాయి.

## త్వరలో ఆర్టీసీలో 7వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్..!


**(మొదటిపేజి తరువాయి)** ఆర్టీసీలో ఉన్న ఖాళీలపై వివరాలను ప్రభు త్వానికి సమర్పించింది. 18 కేటగిరిల్లో 7,545 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు నివేది కలో వెల్లడించింది. నియామక ప్రక్రియ త్వరలోనే ప్రారంభంకానుంది. కేటగిరీల వారీగా ఖాళీల వివరాలు చూస్తే.. డ్రైవర్ పోస్టులు 3,673, కండక్టర్ పోస్టులు 1,813, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 656, అసిస్టెంట్ మెకానిక్, శ్రామిక్ పోస్టులు 579, ట్రాఫిక్ సూపర్ వైజర్ ట్రైనీ పోస్టులు 207, మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ పోస్టులు 179, డిప్యూటీ సూపరింటెండెంట్ పోస్టులు 280 వరకు ఉన్నాయి.

**రైల్వే ఏఎల్‌పీ ఎగ్జామ్ అడ్మిట్‌కార్డులు విడుదల.. నవంబర్ 25 నుంచి పరీక్షలు..** రైల్వేలో అసిస్టెంట్ లోకో పైలట్ నియామక రాత పరీక్ష అడ్మిట్‌కార్డులను రైల్వే శాఖ తాజాగా విడుదల చేసింది. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ నంబర్, యూజర్ పాస్‌వర్డ్ లేదా పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి అడ్మిట్‌కార్డులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ పరీక్షలు నవంబర్ 25, 26, 27, 28, 29 తేదీల్లో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించనున్నారు. వివిధ రైల్వే జోన్లలో మొత్తం 18,799 అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులను ఈ ప్రకటన ద్వారా భర్తీ చేయనున్నారు. మొత్తం పోస్టుల్లో సికింద్రాబాద్ రైల్వే జోన్‌లో 2,528 వరకు ఉన్నాయి. ఫస్ట్ స్టేజ్ సీబీటీ-1, సెకండ్ స్టేజ్ సీబీటీ-2, కంప్యూటర్ బేస్డ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ద్వారా తుది ఎంపిక ఉంటుంది.

## వైకాపాకు మరో షాక్..

ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా

**అమరావతి:** వైకాపాకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే పలువురు ముఖ్యనేతలు ఆ పార్టీని వీడగా.. తాజాగా కైకలూరుకు చెందిన ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా



చేశారు. ఎమ్మెల్సీ పదవితో పాటు ఆ పార్టీకి గుడ్‌బై చెబుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఎమ్మెల్సీ పదవికి చేసిన రాజీనామా లేఖను శాసన మండలి ఛైర్మన్ మోసేనురాజుకు పం పించారు. గతంలో తెదేపాలో కొనసాగిన జయమంగళ వెంకటరమణ.. ఎన్నికల కు కొద్దిరోజుల ముందు వైకాపాలో చేరారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయన విజ యం సాధించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా ఘోర పరాజయం తర్వాత పార్టీకి ఆయన అంటీముట్టనట్లు ఉన్నారు. ఈ క్రమంలో జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు.

## ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్.!

**కొత్తవారికి పెన్షన్లు జారీ.. దరఖాస్తుల స్వీకరణ ఎప్పటి నుండి అంటే.?**

తాజాగా ఏపీ ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా కొత్త పెన్షన్ల జారీ పై ప్రకటన చేసింది. వచ్చే నెల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుంది. ఆన్ లైన్ విధానంతో పాటుగా వార్డు,




గ్రామ సచివాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గ్రామ సభల ద్వారానే నిర్వహించాలని నిర్ణయించింది. దాదాపు రెండు లక్షలకు పైగా కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు ఇప్పటికే పెండింగ్ లో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అంతేకాదు, గత ప్రభుత్వంలో పలువురు అనర్హులకు పెన్షన్లు మంజూరు చేసినట్లు గుర్తించారు. సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ల పంపిణీ సమయంలో ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ఈ క్రమంలో కొత్తగా పెన్షన్ల మంజూరు విషయంలో పక్కాగా వ్యవహరించాలని ప్రభుత్వం అధికారులకు సూచించింది. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందేలా చూడాలని సూచించారు. జన్మభూమి -2 జనవరిలో ప్రారంభించాలని ఇప్పటికే నిర్ణయించిన ప్రభుత్వం ఆ సమయంలోనే కొత్త పెన్షన్లను విడుదల చేయాలనే ఆలోచనలో ఉంది. వృద్ధాప్య, వితంతు పింఛన్ తో పాటుగా అన్ని రకాల పెన్షన్లలో అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తు దారులు తమ అప్లికేషన్లతో పాటు.. ఆధార్, రేషన్ కార్డ్, బ్యాంకు ఖాతా వివరాలు తప్పని సరిగా జత చేయాల్సి ఉంటుంది. బ్యాంకు ఖాతాతో అనుసంధానం అయి ఉన్న వ్యక్తిగత ఫోన్ నెంబర్ ను ఇవ్వాలి. వితంతు పెన్షన్ల కు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతో పాటుగా భర్త డెత్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుంది. వీటిని స్థానిక సచివాలయ సిబ్బంది పరిశీలించి వారి అర్హతను ఖరారు చేస్తారు. వీరికి జనవరి నుంచి కొత్త పెన్షన్లు పంపిణీ చేసేలా నిర్ణయించింది.

## డ్రైవింగ్ రాని డ్రైవర్‌కి స్కూల్ బస్ అప్పగిస్తే.. యాక్సిడెంట్ కాక ఇంకేమవుతుంది.?

మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. డివైన్ గ్రేస్ ఇంటర్నేషనల్ స్కూల్ బస్సు కుందనపల్లి చౌరస్తాలో చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో చిన్నారులకు గాయాలయ్యాయి. డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది చిన్నారులు ఉన్నట్లు తెలుస్తోంది. బస్సు అదుపు తప్పి తొలుత కరెంటు స్థంభాన్ని డీకొట్టింది. అనంతరం చెట్టును ఢీకొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు.

## కంటికి గాయం అయిందని ఆస్పత్రికి తీసుకెళ్తే.. శాశ్వతంగా ఊపిరి తీశారు..

**కంట్లో కర్ర ముక్క గుచ్చుకొని ఆరేళ్ల చిన్నారిని ఆస్పత్రికి తీసుకొస్తే.. డాక్టర్లు ఓవర్ డోస్ మత్తుమందు ఇవ్వడంతో ఆ పాప కన్నుమూసింది. ఈ ఘటన హబ్సిగూడలోని ఆనంద్ కంటి ఆస్పత్రిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.**

కంట్లో కర్ర ముక్క గుచ్చుకుందని ఆసుపత్రికి తీసుకెళ్తే.. వచ్చీరాని వైద్యంతో 6 ఏళ్ల బుజ్జి తల్లి ప్రాణం తీశారు వైద్యులు. మోతాదుకు మించి మత్తుమందు ఇవ్వడంతో ఆ పాప చనిపోయిందని ఆరోపిస్తున్నారు కుటుంబ సభ్యులు. హబ్సిగూడలోని ఆనంద్ కంటి ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే తమ పాప చనిపోయిందని విలపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే%ౌ% ఉమ్మడి వరంగల్ జిల్లా యుగ్గంపల్లికి చెందిన రవి, మౌనిక దంపతులు పటాన్ చెరువు సమీపంలోని బీరంగూడలో నివాసం ఉంటున్నారు. రవి స్థానికంగా ఓ బోర్‌వెల్ ఏజెన్సీలో సూపర్ వైజర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరి పాప ఆడుకుంటూ ఉండగా.. ప్రమాదవశాత్తూ కర్ర ముక్క కంట్లో గుచ్చుకుంది. గాయం అవ్వడంతో.. చందానగర్‌లోని ఆనంద్ కంటి ఆస్పత్రికి తీసుకెళ్లారు తల్లిదండ్రులు. అక్కడ ఏం కాదని చెప్పి%ౌ% కంటి చుక్కల మందు ఇచ్చి పంపించేశారు. కాసేపటికి



గాయం తీవ్రత ఎక్కువ ఉందని.. హబ్సిగూడలో ఉన్న తమ ఆసుపత్రి బ్రాంచ్‌కు తీసుకువెళ్లాలని ఫోన్ చేసి చెప్పారు. దీంతో శుక్రవారం మధ్యాహ్నం హబ్సిగూడలోని ఆసుపత్రికి పాపను తీసుకెళ్లగా డాక్టర్లు ముక్కు ద్వారా మత్తుమందు ఇచ్చినట్లు సమాచారం. ఆ తర్వాత కొద్దిసేపటికే చిన్నారి అపస్మారక స్థితికి వెళ్ళిపోయింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా పాపలో చలనం లేకపోవడంతో.. విషయాన్ని దాచి ఆసుపత్రి యాజమాన్యం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో చిన్నారిని ఎల్బీనగర్‌లోని రెయిన్ బో ఆస్పత్రికి తరలించారు. అప్పటికే చిన్నారి కార్డియాక్ అరెస్టుతో చనిపోయినట్లు అక్కడి డాక్టర్లు నిర్ధారించారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పకుండా రహస్యంగా ఉంచారు ఆనంద్ కంటి ఆస్పత్రి సిబ్బంది. రెయిన్ బో హాస్పిటల్ ద్వారా విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆనంద్ ఐ హాస్పిటల్ డాక్టర్లను నిలదీశారు. దీంతో రాత్రి 10 గంటల సమయంలో చిన్నారి మృతి చెందిన విషయాన్ని ధ్రువీకరించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. మోతాదుకు మించి ఇచ్చిన మత్తుమందు వల్ల తమ కుమార్తె చనిపోయిందని పాప తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా వినిపించారు.


## ఎమ్మార్వో కార్యాలయం ముందు "చాకిరేవు".!

**బట్టలు ఉతికి, ఆరేసి వెరైటీ నిరసన..**

ఇదేంది.! ఇదేంది అయ్యా నేను ఎప్పుడు చూడలే ఇలాంటి నిరసన. నగ్న ప్రదర్శన నిరసన చూసుంటాం.. అరమీసం, అర గుండు గీయించుకునే నిరసనలు చూసుంటాం.. మోకాళ్ళ మీద నిలబడి.. ఒంటి కాలు మీద నిలబడి.. పొర్లు దండాలు పెట్టి ఇలాంటి అనేక నిరసనలు చూసుంటాం. కానీ శ్రీ సత్యసాయి జిల్లా కదిరి ఎమ్మార్వో కార్యాలయం దగ్గర ఓ బాధితుడు చేసిన నిరసన చాలా వెరైటీగా ఉంది. కదిరి ఎమ్మార్వో కార్యాలయం ముందు గంగులప్ప అనే వ్యక్తి ఏకంగా చాకిరేవు పెట్టాడు. తాసిల్దార్ కార్యాలయం ముందు బట్టలు ఉతుకుతూ బాధితుడు గంగులప్ప వినూత్నంగా తన నిరసన వ్యక్తం చేశాడు. కాళసముద్రం గ్రామానికి చెందిన గంగులప్ప తన భూమి కొలతలు వేసి.. పాసుబుక్ ఇవ్వాలని ఏళ్ల తరబడి రెవెన్యూ అధికారులు చుట్టూ తిరుగుతున్నా.. పట్టించుకోవడంలేదని ఎమ్మార్వో కార్యాలయం ముందు నిరసనకు దిగాడు. రజక వృత్తి చేసుకునే గంగులప్ప.. ఆ వృత్తినే నిరసనకు ఉపయోగించుకున్నాడు. భూమి కొలతలు వేసేందుకు వీఆర్వో డబ్బులు అడుగుతున్నాడని గంగులప్ప ఆరోపిస్తున్నాడు. అదేవిధంగా స్థానిక వైసీపీ నాయకుడు రెవిన్యూ అధికారులు భూమి కొలతలు వేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ.. కదిరి ఎమ్మార్వో కార్యాలయం ముందు బట్టలు ఉతికి నిరసన వ్యక్తం చేశాడు. ఉతికిన బట్టలను తాసిల్దార్ కార్యాలయం ముందు తాడు కట్టి%ౌ% ఆరేసాడు. తనకు న్యాయం జరిగే వరకూ మిమ్మల్ని వదిలిపెట్టేది లేదంటూ.. అధికారులు బయటకు రావాలంటూ గంగులప్ప చాకిరేవు పెట్టాడు. తాసిల్దార్ కార్యాలయం ముందు బట్టలు ఉతికి.. భార్యతో కలిసి కార్యాలయం ముందు బైఠాయించి గంగులప్ప నిరసన వ్యక్తం చేశాడు. తనదైన స్టైల్ లో గంగులప్ప చాకిరేవు నిరసన అక్కడున్న వారందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.

## అల్పపీడనం ఎఫెక్ట్..

ఏపీలోని ఈ ప్రాంతాలకు వర్షసూచన



**నవంబర్ 23న ఆగ్నేయ బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా పయనించి, తదుపరి 2 రోజుల్లో దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య భాగాలపై వాయుగుండంగా మారే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఏపీ వెదర్ రిపోర్ట్ తెలుసుకుందాం పదండి....**

నవంబర్ 23 వ తేదీ 2024 ఉదయము 08:30 గంటలకు తూర్పు భూమధ్యరేఖ హిందూ మహాసముద్రం, ఆనుకుని ఉన్న దక్షిణ అండమాన్ సముద్రం %ఒ% ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం ప్రభావంతో, తూర్పు హిందూ మహాసముద్రం%ౌ% దానిని ఆనుకుని వున్న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడన ప్రాంతం ఏర్పడింది. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా పయనిస్తూ దక్షిణ బంగాళాఖాతంలోని మధ్య భాగాలపై నవంబర్ 25న వాయుగుండముగా ఏర్పడే అవకాశం ఉంది. ఆ తర్వాత వాయువ్య దిశగా కదులుతూ తదుపరి 2 రోజుల్లో తమిళనాడు-శ్రీలంక తీరాలు వైపు వెళ్లే అవకాశం ఉంది. అంతేగాక ఆంధ్రప్రదేశ్, యానంలో దిగువ ట్రోపో ఆవరణములో ఈశాన్య గాలులు వీస్తున్నాయి.

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :- **శనివారం, ఆదివారం, సోమవారం :-** వాతావరణము పొడిగా ఉండే అవకాశముంది .

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్, రాయలసీమ :-**

**శనివారం, ఆదివారం, సోమవారం :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. అయితే అల్పపీడనం ప్రభావంతో మంగళ, బుధవ్వారాల్లో (26,27న) కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు, రాయలసీమలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. రైతులు పంట పొలాల్లో నిలిచిన అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలి. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలలో ఉంచాలని, ఉద్యానవన పంట మొక్కలు/చెట్లు పడిపోకుండా సపోర్టు అందించాలి.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ సర్వే..

ఇంటింటి కుటుంబ సర్వేలో సరికొత్త రికార్డు..

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శుక్రవారం నాటికి మరో కీలక మైలు రాయి దాటింది. అతి తక్కువ వ్యవధిలోనే రాష్ట్రంలో కోటి కుటుంబాల గణనను పూర్తి చేసింది. ఏడు జిల్లాల్లో నూటికి నూరు శాతం సర్వే పూర్తయింది.**

అన్ని వర్గాల సంక్షేమం, సామాజిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే దేశంలోనే ఆదర్శంగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శుక్రవారం నాటికి మరో కీలక మైలు రాయి దాటింది. అతి తక్కువ వ్యవధిలోనే రాష్ట్రంలో కోటి కుటుంబాల గణనను పూర్తి చేసింది. సామాజిక సాధికారత లక్ష్యంగా అన్ని వర్గాలకు సమానమైన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర ప్రయత్నం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నవంబర్ 6వ తేదీన మొదలైన ఈ సర్వే ద్వారా ఇప్పటివరకు 16 రోజుల్లో ఒక కోటి కుటుంబాల గణనను పూర్తి చేసింది. ఇంత తక్కువ సమయంలోనే కోటి కుటుంబాల వివరాలను సేకరించి కొత్త రికార్డు నెలకొల్పింది. దేశానికే ఆదర్శంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే రాష్ట్రం నలుమూలాల విజయవంతంగా సాగుతోంది. ప్రజలందరూ స్వచ్ఛందంగా సర్వేలో పాలుపంచుకుంటున్నారు. మొత్తం 33 జిల్లాల్లో శుక్రవారం నాటికి దాదాపు ఎనిమిది జిల్లాల్లో సర్వే పూర్తయింది. ములుగు, జనగాం జిల్లాల్లో వందకు వంద శాతం పూర్తి కాగా నల్గొండ, మెదక్లో 99.9%, యాదాద్రి భువనగిరి, జగిత్యాల, గద్వాలలో 99% శాతం సర్వే పూర్తయింది. కామారెడ్డిలో 98.5%, మంచిర్యాల, అసిఫాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల జిల్లాల్లో 98 శాతం సర్వే జరిగింది. వేరే ప్రాంతాల్లో నివాసముంటున్న వారు, ఇండ్లకు తాళాలున్నవి.. ఇలాంటివి మినహాయిస్తే వీటన్నింటా సర్వే పూర్తయిందని అధికారులు తెలిపారు. మొదట్లో అనుమానాలు, అపోహలు వ్యక్తమైనప్పటికీ కుల గణనతో సామాజిక సాధికారతతో పాటు, భవిష్యత్తులో బీసీ, ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాలందరి అభ్యున్నతికి ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునివ్వటంతో అన్ని వర్గాల్లో సర్వేపై సానుకూలత వ్యక్తమైంది. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు.. వివిధ దశల్లో దాదాపు లక్ష మందికిపైగా ఉద్యోగులు ఈ మహా యజ్ఞంలో పాలుపంచుకోవటం విశేషం. సర్వేలో ముందుగా నవంబర్ 6వ తేదీ నుంచి 8వ తేదీ ఇళ్ల గణనను ప్రభుత్వం చేపట్టింది. సర్వేలో బాగంగా రాష్ట్రంలో మొత్తం 1,16,14,349 కుటుంబాలున్నట్లు గుర్తించింది. నవంబర్ 9వ తేదీ నుంచి సర్వే ప్రారంభించింది. ఎన్యుమరేటర్లను ఇంటింటికీ పంపించి వివరాలను సేకరించటం ప్రారంభించింది. మొత్తం 1,16,14,349 కుటుంబాల్లో.. గ్రామీణ ప్రాంతాల్లో 64,41,183, పట్టణ ప్రాంతాల్లో 51,73,166 కుటుంబాలు ఉన్నట్లు సర్వేలో లెక్కతేలింది. ఈ సర్వే చేపట్టేందుకు మొత్తం 87,807 మంది ఎన్యుమరేటర్లు, గ్రామీణ ప్రాంతాల్లో 47,561, పట్టణ ప్రాంతాల్లో 40,246 మంది విధుల్లో ఉన్నారు. సర్వే జరుగుతున్న తీరును పరిశీలించటంతో పాటు ప్రతి పది మంది ఎన్యుమరేటర్లకు ఒక పర్యవేక్షకుడిని నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా 8788 మంది సూపరింటెండెంట్లు సర్వేలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక కోటి గృహాల సర్వే పూర్తయింది. నవంబర్ 6న ప్రారంభమైన సర్వే శుక్రవారం నవంబర్ 22 నాటికి 1,01,40,767 కుటుంబాల వివరాలను సేకరించింది. మొత్తం 87.1 శాతం సర్వే పూర్తయింది. జన సాంద్రత ఎక్కువగా ఉండటంతో గ్రేటర్ హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో సర్వే నెమ్మదిగా సాగుతోంది. అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే ఫిబ్రవరి 4వ తేదీన సీఎం నేతృత్వంలో భేటీ అయిన రాష్ట్ర మంత్రివర్గం ఇంటింటి సర్వే ద్వారా కుల గణన చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 16వ తేదీన ఈ సర్వే చేపట్టేందుకు అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం చేసింది.సెప్టెంబర్ 12వ తేదీన ఇంటింటి సర్వే కుల గణన చేపట్టేందుకు అవసరమైన విధి విధానాలను ఖరారు చేసేందుకు ప్రభుత్వం కేబినేట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఆరుగురు మంత్రులతో ఏర్పాటైన సబ్ కమిటీ వివిధ దఫాలుగా సమావేశమైంది. అక్టోబర్ 9వ తేదీన మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన సిఫారసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన పేరిట సర్వే చేపట్టాలని, ప్రణాళిక విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా నియమించారు. అక్టోబర్ 10వ తేదీన ప్రణాళిక విభాగం సర్వేకు సంబంధించిన పూర్తి విధి విధానాలతో జీవో నెం.18 జారీ చేసింది.

## గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న వ్యక్తులు అరెస్ట్

**దేవరపల్లి నవంబర్ 23 సూర్య న్యూస్** దేవరపల్లిలో గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన దేవరపల్లి పోలీసులు వీరు వద్ద నుండి రెండు మోటార్ బైకులు గంజాయితో ఉన్న మూడు బ్యాగులు స్వాధీనం చేసుకున్నారు పరిశీలించగా 40 కేజీల 550 గ్రాముల గంజాయిని అక్రమ రవాణా చేస్తున్నారని నలుగురు వ్యక్తులు కేరళ రాష్ట్రానికి చెందిన అమల్ కృష్ణ మహమ్మద్ సాహల్ సాహల్ మూన్ అభినవ్ పుణథిల్ ముత్తల్ నలుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని దేవరపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరావు నాయక్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం మీడియా సమావేశం లో తెలిపారు ముద్దాయిన అరెస్ట్ చేయడంలో సహకరించిన సిబ్బంది చంద్రశేఖర్. భీమరాజు. ఎస్ కే సలీం. బాలచంద్రరావు. కె రామ్ గోపాల్. రామారావు తదితరులను ఉన్నదా అధికారులు అభినందించారు.



## కదం తొక్కిన వాలంటరీలు
## కలెక్టరేట్ వద్ద ధర్నా నిరసన

సి ఐ టి యు సంపూర్ణ మద్దతు

**పాడేరు నవంబర్ 23సూర్య న్యూస్:** ఏపీ గ్రామ వార్డు వాలంటరీస్ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్. సుందరరావు మాట్లాడుతూ.. గ్రామ వార్డు వాలంటరీలకు సంబంధించి రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలనీ, అలాగే జాబ్ కార్డు విడుదల చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలనీ, రాజీనామా చేసినటువంటి వాలంటీర్లు అం దరిని వీదులకు తీసుకోవాలని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అందర్నీ విధులకు తీసుకొని రూ 10,000 రూపాయలు పెంచుతామని హామీ ఇచ్చారన్నారనీ ఆ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.కానీ ఇప్పుడు చూస్తే ఏరు దాటకమునుపు ఏటి మల్లన్న ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్న చందంగా ఉన్నదని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చి వారి సమస్యలు పరిష్కరించాలని డిమండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వాలంటరీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం .ప్రసాద్ రావు, బి. కొండబాబు,సిఐటియు ఉప అధ్యక్షులు బి. సన్నిబాబు పలువురు మాట్లాడుతూ... అసెంబ్లీ సాక్షిగా మంత్రులు అబద్దాలు చెప్తున్నారని అన్నారు. ఈ వ్యవస్థ లేకుండా 2024 మే వరకు వేతనాలెలా చెల్లించారని ఆగ్రహం వెక్తం చేసారు.అసెంబ్లీలో మంత్రి బాల వీరాంజనేయ స్వామి వాలంటీర్ల విషయంలో ప్రజలకు అసత్యాలు చెప్తుంటే చంద్రబాబు మౌనంగా ఉండడాన్ని తప్పుపడుతూన్నామని అన్నారు.2023 ఆగస్టు తర్వాత వాలంటీర్లను రెన్యువల్ చేయకుండా 2024 మే వరకు వేతనాలు ఎలా చెల్లించారని ప్రశ్నించారు. ఎన్నికల విధుల నుండి వాలంటీర్లను తప్పించాలని హైకోర్టుకు ఎందుకు వెళ్లారని నిలదీశారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో ప్రజలకు అసత్యాలు చెప్పడానికి మానుకోవాలని, మంత్రి బాల వీరంజనేయ స్వామి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వాలంటీర్లందరిని కొనసాగించి, కూటమినేతలకు ఓట్లు వేసి గెలిపిస్తే ఇలా అబద్ధాలు చెప్పి నమ్మకాన్ని పోగొట్టుకోవద్దని, అవ సరమైతే వాలంటీర్లందరిని సమీకరించి కలెక్టరేట్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులు ఎస్. ధర్మాన్ పడాల్ మద్దతునిచారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమనికి జి.దేవా, టి. శోభన్, చిన్నయ్య, సురేష్ కుమార్, సత్యారావు, తాతబాబు, కృష్ణారావు, ఆనంద్, కొండమ్మ, భవాని, లతో పాటు 11మండలాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





### అదానీ గ్రూపుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసుకున్న
## ఒప్పందాలన్నింటినీ రద్దు చేసుకోవాలి

**కుక్కునూరు నవంబర్ 23 సూర్య న్యూస్** సెకి నుండి రాష్ట్ర డిస్కాములు విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునేందుకు అదానీ గ్రూపు భారీ ముడుపులు చెల్లించిందని అమెరికా కోర్టులో వ్యాజ్యం నమోదు నేపథ్యంలో, ఈ అంశంపై సిటింగ్ న్యాయమూర్తితో విచారణ జరపాలని ఈలోగా అదానీ గ్రూపుతో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల రద్దు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి భయ్యాన శ్రీను డిమాండ్ చేశారు. శనివారం నాడు సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కుక్కునూరు ప్రధాన సెంటర్ వద్ద సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ,గౌతమ్ అదానీ, మరో ఏడుగురు నిందితులు 'సెకి' నుండి ఆంధ్రప్రదేశ్ డిస్కాములు 7 గిగావాట్ల సౌర విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేయడానికి 2019–24 మధ్య అధికారంలో వున్న వారికి 1750 కోట్లు ముడుపులు చెల్లించినట్లు అమెరికాలోని తూర్పు న్యూయార్క్ జిల్లా కోర్టులో (సిఆర్ నెం. 24– సిఆర్– 433, తేదీ 2024 అక్టోబర్ 24) కేసు నమోదైందని. సెకి నుండి విద్యుత్ కొనుగోలుకు రాష్ట్ర డిస్కాములు చేసుకున్న ఒప్పందం రాష్ట్రానికి నష్టదాయకమని తొలి నుండి సిపిఎం వ్యతిరేకించడం, దాన్ని రద్దు చేయాలని కోరడం జరుగుతోంది. విద్యుత్ నియంత్రణ మండలి జరిపిన పబ్లిక్ హియరింగ్లలో మా పార్టీ ప్రతినిధులు ఆయా సందర్భాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉన్నారు. అంతేగాక ప్రస్తుత ఆర్థిక మంత్రి, నాడు ప్రతిపక్షంలోనున్న పయ్యావుల కేశవ్ 'సెకి'తో ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది. ఒప్పందాన్ని విద్యుత్ ఉద్యోగులు, సాధారణ ప్రజలు కూడా వ్యతిరేకించారు. 2019–20 మధ్య సెకి ఒప్పందమే గాక రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్లాంట్లు, విశాఖలో డేటా సెంటర్, గంగవరం పోర్టు వంటి వివిధ ప్రాజెక్టులను అదానీ గ్రూపు సంస్థలతో నాటి ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుని ప్రభుత్వ ఆస్తులను, ప్రజల సంపదను వారికి ధారాదత్తం చేసిందని, అదానీ గ్రూపు ఆర్థిక అక్రమాలకు పాల్పడుతోందని గతంలో హిండెన్బర్గ్ నివేదిక కుండబద్దలు కొట్టిందని అన్నారు. అధికారంలో వున్న వారికి భారీగా ముడుపులు చెల్లించిందని ఇప్పుడు ఏకంగా కోర్టులో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు మండల కమిటీ సభ్యులు యర్నం సాయికిరణ్, పట్ల లక్ష్మయ్య,వర్స వీరస్వామి,సభ్యులు తిరోజుల సురేష్,కడారి తిరపతయ్య, వెంకటేష్, రమేష్,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాలు మారిన పేద ప్రజల జీవితాల్లో వెలుగు లేదు– సిపిఐ

**రాయదుర్గం నవంబర్ 23 సూర్య న్యూస్ :** ఇల్లు లేని నీరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలి సిపిఐ పార్టీ పేర్కొన్నారు, రాయదుర్గం తాలూకా సిపిఐ కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ. బొమ్మనహాళ్ మండలంలోని బోలనగుడ్డం గ్రామంలో ఇల్లు లేని నిరు పేదలకు, పాలకులు మారిన ప్రజల జీవితాలు మాత్రం మారడం లేదన్నారు, గ్రామ సచివాలయం వద్ద సిపిఐ పార్టీ అధికారులకు లబ్ధిదారులతో కలిసి వినతి పత్రం అందించారు, గత ప్రభుత్వం హాయంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు చొప్పున ఇల్లు స్థలాలు పట్టాలు ఇవ్వలేదన్నారు, పేదల నివాసానికి ఏం మాత్రం సరిపోద్దని భారత కమ్యూనిటీ పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయులు ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఖాతారు చేయకుండా ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లిందన్నారు, 32 లక్షల మందికి ఇల్లు పట్టాలు ఇచ్చినప్పటికీ పేదలు స్థలాల పట్ల సుముఖత చూపలేదు అన్నారు, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం కూడా కేవలం 1,80,000 మాత్రమే ప్రకటించారన్నారు, ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తి చేయలేని పేదల చెప్తున్న వైసిపి ప్రభుత్వం మొండిగా ముందుకు వెళ్లిందన్నారు, ఇల్లు స్థలాలు పట్టాలు నిరుపయోగకంగా మారాయి అన్నారు, ఇప్పుడు ఉండే





ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండుసెంట్లు చొప్పున ఇల్లు స్థలాలు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చారు అన్నారు, ప్రతి పేదలకు ఇంటికి నాలుగు లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం కూడా జరిగిందన్నారు, బోలనగుడ్డం గ్రామంలో సొంత ఇల్లు లేక దాదాపు 15 సంవత్సరాల నుంచి అద్దె పిల్లల్లో బ్రతుకుతున్న సందర్భాలు ఉన్నాయన్నారు, కనీసం కూటమి ప్రభుత్వమైన పేద ప్రజల పైన దృష్టి సారించాలని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రస్తుత అధికార ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ బొమ్మణహాల్ మండలం పార్టీ ఇంచార్జ్ కోట్రెష్, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, తిప్పేస్వామి, దుగ్గన, నాయకులు, గుదాస్, అర్జున్, బసిరెడ్డి, సుధాకర్, శ్రీనివాసులు, రామాంజి, మహిళలు, అర్జీదారులు, తదితరులు, పాల్గొన్నారు.

### నిత్యవసరవస్తువులు తో పాటు
## భోజనాలు పంపిణి

**కొవ్వూరు నవంబర్ 23 సూర్య న్యూస్ :** దేవొక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో కుష్టి రోగులకు 12,000 వేల రూపాయలు తో నిత్యవసరవస్తువులు తో పాటు భోజనాలు పంపిని,ఆర్థిక సహాయం అందించిన దాతలు తాళ్లపూడి డాక్టర్ మూర్తి , మంగన్న సర్జికల్ అండ్ మెటర్నటీ నర్సింగ్ హోమ్ వారు అందించిన 6,000 వేల రూపాయలు మరియు పెనుమాక జ్యోత్స్న అమ్మ కుమార్తె మానస పుట్టినరోజు సందర్భముగ వారు అందించిన 6,000 వేల రూపాయలు ఆర్థిక సహాయంతో కుష్టు రోగులకు నిత్యవసర వస్తువులుతో పాటు భోజనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో దేవొక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధులు ప్రత్తిపాటి అబెద్నెగో, చందు పాల్గొన్నారు ఆర్థిక సహాయం అందించిన దాతలకు అబెద్నెగో ధన్యవాదములు తెలియజేశారు .



## మండలంలో టీడీపీ సభ్యత్వం నమోదు

కుటుంబానికి అండ జిల్లా టీడీపీ నాయకులు కదిరెప్ప

**బుక్కరాయసముద్రం నవంబర్ 23 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని ఇస్లాంపూర్ కాలనీ లో టీడీపీ యువ నాయకులు కిరణ్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల మాజీ ఎంపీపీ, జిల్లా టీడీపీ నాయకులు కదిరెప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వంతో కుటుంబానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రమాదంలో సభ్యులు మరణిస్తే 5 లక్షల భీమా పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదువు విద్యాబుద్ధులు విద్యావంతులు కు ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్లాం పూర్ కాలనీ మైనార్టీ యువత, మహిళలు పాల్గొన్నారు.



### జిల్లా లాభాపేక్ష రహిత సంస్థల ఫోరం ప్రారంభోత్సవానికి ఆహ్వానం

జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ



**పాడేరు నవంబర్ 23 సూర్య న్యూస్:** కలెక్టరేట్ కార్యలయం లో నమోద చేస్కున్న అన్ని స్వచ్ఛంద సంస్థలు లకు,సి ఎస్ఆర్ మరియు లాభాపేక్షలేని సంస్థలకు 'జిల్లా లాభాపేక్ష రహిత సంస్థల ఫోరం ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తునట్టు శనివారం జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ ఒక ప్రకటన లో తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ నెల29 న మద్యాహ్నం 4.00 లకు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఫోరం ను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ అధ్యక్షతన 'డిస్ట్రిక్ట్ నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్ ఫోరమ్' ప్రారంభోత్సవ%శీ% అనతరం స్వచ్ఛంద సంస్థలు, సి ఎస్ఆర్ మరియు లాభాపేక్షలేని సంస్థ ప్రతినిధులు తో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ ఏఎస్ దినేష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి కీలకోపన్యాసం చేస్తారని అన్నారు. పూర్తి వివరాలకు జి. నారాయణ రెడ్డి ని 8106797474 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని తెలియజేశారు

### పంచేకొద్దీ తరగనిది రక్తం- రక్తదాన శిబిరానికి
## విశేష స్పందన

**గుంతకల్లు నవంబర్ 23 సూర్య న్యూస్ :** పట్టణంలోని ఎస్కేపి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జనవిజ్ఞాన వేదిక ఎన్ఎస్ఎస్ మరియ ఎన్సిసి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 50 మంది విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ రక్తాన్ని ప్రభుత్వ గుంతకల్లు బ్లడ్ బ్యాంక్ వారు సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మయ్య సభ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రెండవ పట్టణ సీఐ మస్తాన్ మరియు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ , రూరల్ ఎస్ఐ రాఘవేంద్రప్ప తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ..... అన్ని దానాల్లో కన్నా రక్త దానం మిన్న అని మానవుని శరీరంలో 5 నుండి 6 లీటర్ల రక్తం ఉంటుందని రక్తదాన సమయంలో కేవలం 350 మిల్లీ లీటర్ల రక్తాన్ని సేకరిస్తారని రక్తదానం చేసే కొద్ది కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందని మానవుని దేహం చలమ లాంటిదని రక్తదానం చేయడం వల్ల ఎలాంటి అనారోగ్య బారిన పడకపోవడమే కాకుండా పోయే ప్రాణాలకు పునర్జన్మను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్ స్కూల్ కరస్పాండెంట్ కొట్టరం మాథ్యూ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ , ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, ఎన్ఎస్ఎస్ నేషనల్ వాలంటీర్ సంజీవ్ రాయుడు, అధ్యాపకులు డాక్టర్ నాగరాజ్, ఫిజికల్ డైరెక్టర్ సురేష్, జనవిజ్ఞాన వేదిక నాయకులు చంద్రశేఖర్, టీచర్ మల్లయ్య, మిమిక్రీ కళాకారుడు కొమ్మే లింగమూర్తి ,ల్యాబ్ టెక్నీషియన్లు బ్లడ్ బ్యాంక్ సత్య,ఉమా రాజు తదితరులు పాల్గొన్నారు.



### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు
## న్యాయవాదులు కృతజ్ఞతలు

**గుంతకల్లు నవంబర్ 23 సూర్య న్యూస్ :** కర్నూలులో హైకోర్టు బెంచ్ ను ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బి ఎస్. కృష్ణారెడ్డి, మరియు న్యాయవాదులు గుంతకల్లు కోర్ట్ ఆవరణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయం నందు చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హైకోర్టు బెంచ్ తో పాటు మానవ హక్కుల కమిషన్, లోకాయుక్త సంస్థను, కర్నూల్ లోనే కొనసాగిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు క్యాబినెట్ మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీగవర్నమెంట్ ప్లీడర్ లక్ష్మన్న, సీనియర్ న్యాయవాదులు రజాబ్ వలి, ఎంజి భాస్కర్ గౌడ్, ఆర్ బడే సాబ్, పత్తికొండ నాగరాజు తదితరులు న్యాయవాదులు సంబరాలు జరుపుకొని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహానంది క్షేత్రంలో దాత దురుసు ప్రవర్తనతో విసిగిపోయాం..!

ఆలయ వేద పండితులు..ఈవో నల్లకాలవ శ్రీనివాసరెడ్డి

**మహానంది నవంబర్ 23 సూర్య న్యూస్** మహానంది క్షేత్రంలో పౌర్ణమి రోజు జరిగిన సంఘటన కు మీడియా ముందుకు వచ్చిన ఆలయ అర్చకులు. దాత దురుసు ప్రవర్తనతో విసిగిపోయామని మహానంది దేవస్థానం ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ,వేద పండితులు రవిశంకర్ అవధాని శుక్రవారం మీడియా సమావేశంలో పేర్కొన్నారు. కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా జరిగిన పూజ కార్యక్రమంలో భాగంగా కూరగాయల దాత నంద్యాలకు చెందిన మార్కెట్ ప్రసాద్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారని ఈ సందర్భంలో తనను అగౌరవపరిచారని దేవాదాయ కమిషనర్ కు తమపై ఫిర్యాదు చేసినట్లు ఈవో, రవి శంకర్ అవదానికి తెలిపారు. దీంతోపాటు మహానంది క్షేత్రంలో జరిగే నిత్య ప్రసాద అన్న వితరణ కార్యక్రమానికి కూరగాయలు సరఫరా నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారని తెలిపారు. కానీ వాస్తవంగా ఆరోజు జరిగిన పరిస్థితులను మీడియా మిత్రులకు తెలియజేస్తున్నానని వేద పండితులలో ఒకరిని క్షేత్రంలోని ప్రధాన ఆలయంలో దాత అవమానించారని కానీ దాతపై గౌరవంతో తాము బయ టికి చెప్పలేకపోయాం అన్నారు. మహనది క్షేత్రానికి ఆ దాత ఎంతో సేవ చేశారని దానిని మర్చిపోలేము అని కానీ ఆ దాత తమ పట్ల ప్రవర్తించిన తీరు బాగా లేదన్నారు. తమపై కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో తాము ఈ విషయం బయటికి వెల్లడించాల్సి వచ్చింది అన్నారు. మరి ఇన్ని రోజులు ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించగా దాత పై గౌరవంతో వెల్లడించలేదని తమపై ఫిర్యాదు చేయడంతో మీడియా ముందుకు వచ్చామని తెలిపారు. నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి కూరగాయలు అందించడానికి కొంతమంది ముందుకు వచ్చారని ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్తీక పౌర్ణమి ముగిసి వారం రోజుల తర్వాత మీడియా సమావేశం పెట్టి దాత పై ఆరోపణలు చేయడం సబబేనాని ప్రశ్నించగా మాపై ఫిర్యాదు చేశారు కాబట్టి మేము మీడియా ముందు వెల్లడించాల్సి వచ్చిందని అధికారులు మరి యు అవధానులు వెల్లడించడం చర్చనీయంశంగా మారింది.





సూర్య
ఆదివారం 24 నవంబర్, 2024

# మళ్లీ వైసీపీలోకి చేరుతున్న నేతలు



**తాళ్ళపూడి నవంబర్ 23 సూర్య న్యూస్ :** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఇటీవల వైసీపీకి రాజీనామా చేసిన నేతలు తిరిగి ఆ పార్టీలోకి చేరుతున్నారు తాజాగా కొవ్వూరు వైసీపీ ఇంచార్జ్ తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో తాడేపల్లి లో ఉన్న వైయస్ జగన్ ఆధ్వర్యంలో తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు శుక్రవారం వైసీపీలోకి చేరారు నిడదవోలు 28వ వార్డు కౌన్సెలర్ ఆకుల ముకుందరావు, 10వ వార్డు కౌన్సిలర్ అరుగోలను వెంకటేశ్వరరావు మళ్లీ పార్టీ అధినేత సమక్షంలో సొంత గూటికి చేరారు .

### సత్య సాయి బాబా 99వ పుట్టినరోజు

# దుప్పట్ల పంపిణీ

**గోపాలపురం నవంబర్ 23 సూర్య న్యూస్ :** శ్రీ సత్య సాయి బాబా 99వ పుట్టినరోజు వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. శనివారం సత్యసాయి




ఆలయ ప్రాంగణం వద్ద శ్రీ సత్య సాయి బాబా పుట్టినరోజు సందర్భంగా, ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 1000 మందికి అన్న సమారాధన కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కర్లపాటి చిన్నబ్బాయి, జలావతి దంపతులు ఆర్థిక సౌజన్యంతో 99 వ పుట్టినరోజు వేడుకను పురస్కరించుకుని 99 మంది వృద్ధులకు వితంతువులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొమ్మ రెడ్డి రాణి, మద్దిపాటి శశిదేవి, బాల భాస్కరరాజు, గేదెల మంగాయమ్మ, తదితర భక్తులు పాల్గొన్నారు.

### పాడి పశువుల అభివృద్ధికి...

# మినీ గోకులం అవసరం

**గ్రామాలలో వలసలు వెళ్ళకండి ఉపాధి పని కల్పిస్తాం**
**ఈవోపీఆర్డి బాలన్న, ఏపీవో జుబేర్ అహ్మద్**





**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 23 సూర్య న్యూస్** పాడి పశువుల అభివృద్ధికి మినీ గోకులం షెడ్లు చాలా అవసరమని గ్రామాల్లో రైతులు సద్వినియోగం చేసుకోవాలని బాలన్న, ఏపీవో జుబేర్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో గోకులం షెడ్లు మంజూరు అయిన వారందరూ కూడా త్వరగా పూర్తి చేసుకుంటే ప్రభుత్వం వారికి బిల్లులు చెల్లించటానికి సిద్ధంగా ఉందని తెలిపారు. శనివారం దౌల్తాపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సుధీర్, టిడిపి నాయకులు మేకల రామాంజనేయులు ఆధ్వర్యంలో ఉపాధి హామీ నిధులు రూ, ఒక లక్ష 80 వేలుతో కె.శ్రీనివాసులు రైతు నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డు ను గ్రామసర్పంచ్ లక్ష్మీ దేవమ్మ, అధికారులు పూజ నిర్వహించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోకులం షెడ్లు రైతులకు పాడి పశువులకు, వ్యవసాయ పనిముట్ల పెట్టుకోవడానికి ఉపయోగకరంగా ఉంటాయన్నారు. అనంతరం ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి వలసలు వెళ్లకుండా గ్రామంలోని పనులు కల్పిస్తామని యు ఓపిఆర్డి బాలన్న, ఏపీవో జుబేర్ అహ్మద్ గ్రామ ప్రజలకు, మహిళలకు తెలిపారు. ఉపాధి మండల కోఆర్డినేటర్ సురేష్, సి టి ఏ ఉలిగప్ప, టెక్నికల్ అసిస్టెంట్ మారుతి టిడిపి నాయకులు లక్ష్మన్న, ప్రభాకర్, మస్తాన్, రాముడు సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ రంగ సంస్థల

# ప్రైవేటీకరణను ఆపాలి

**దేవనకొండ నవంబర్ 23 సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం



చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి. వీరశేఖర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం.నరస రావు లు కోరారు. వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అమలు చేస్తు న్న నాలుగు కార్మిక కోడ్ ల వలన కనీస వేతనం ఉద్యోగ భద్రత, సామా జిక భద్రత, ఎనిమిది గంటల పని దినం హ క్కులు వంటి హామీలను రద్దు కాబోతున్నాయని ఆరోపించారు. ఈ నాలు గు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక సంఘాలు కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్నాయని గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ ఏడాది నుండి పలు రైతు సంఘాలు పోరాటాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, అశోక్ నాగేష్ పాండు నాగరాజు యూసుఫ్ బాషా బలరాముడు బడే సాహెబ్, రాఘవేంద్ర, భాస్కర్, మధు, శంకర్, శ్రీనివాసులు, మహేష్ మహేంద్ర పెద్దయ్య రాముడు బండ్లయ్య చిన్నరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ విస్తరణ పనులు ఆపేందుకు

**ఆగమేగలపై అమరావతి కి వర్తక సంఘం నేతలు...?...అభివృద్ధికి నోచనివ్వకుండ అడ్డుకొనే ప్రయత్నం..!...ఆదివాసుల అవస్థలు తీర్చడమ్మా..?**

**గిరిజనేతర్ల వ్యాపారాలు ముఖ్యమో..?.. గిరిజన కూటమి నేతలు తెల్చు కోవాలి...?**

**పాడేరు నవంబర్ 23సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల విభజన అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు మెడికల్ కళాశాలలో ఇతరేతర సమస్యల పై రోజుకి జిల్లా నలుమూల నుండి వేలాదిమంది పాడేరు పట్టణానికి వస్తూ పోతుంటారు. అలానే వివిధ పర్యాటక కేంద్రాలకు పాడేరు కేంద్ర బిందువు కావడం వలన సందర్శకులు, పర్యటకులు కూడా సంవత్సరానికి మూడు నాలుగు నెలల పాటు వేలాదిమంది వస్తూ ఉంటారు. ఈ క్రమంలోపాడేరు పట్టణంలో40 అడుగుల రోడ్డుమాత్రమే ఉండడంతో ట్రాఫిక్ సమస్య పెద్ద ఎత్తున పెరిగింది. దీనికి మరొక్క ప్రధాన కారణం రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ దాటి వర్తకులు తమ వ్యాపార సముదాయాలను రోడ్డు మార్జిన్ వరకు వ్యాపారాలు చేయటం వలన, వారివ్యాపార సముదాయాల ముందు ఉన్న ఖాళీ స్థలాన్ని మరికొంతమందికి వ్యాపారారీత్యా అద్దెకివ్వడం వలన వినియోగదారులు తమ అవసరాల నిమిత్తం వస్తువుల వినియోగం కై వచ్చి ఎక్కడ పార్కింగ్ స్థలం లేక రోడ్లపైనే తమ వాహనాలు నిలుపుదల చేయడంతో మరింత ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దీని మూలంగాగతంలో అనేకమార్లుఅత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి చేరాల్సిన అంబులెన్స్లు కావచ్చు, జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రయాణిస్తున్న వాహనాలు ట్రాఫిక్ లో ఇరుక్కొనిపోయినా పరిస్థితి ఏర్పడింది.అత్యవసర పరిస్థితి ఆసుపత్రికి చేరేలోపే ప్రజలు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితిలు నెలకొన్నాయి. దీన్ని పరిగణంలో తీసుకొని పట్టణంలో ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే దిశగా గతంలో ఉన్న కలెక్టర్లు రోడ్డుకు ఇరువైపుల అక్రమంగా నిర్మించిన వ్యాపార సముదాయాలను తొలగించడం జరిగింది.




కానీ గతంలో ఉన్న రాజకీయ ప్రభుత్వ ఒత్తిడి వలన రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించకుండా పాడేరు పట్టణ అభివృద్ధికి, ట్రాఫిక్ సమస్యని పక్కన పెట్టడం జరిగింది. మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకవైపు నేషనల్ 516ఇ, జాతీయ రహదారి పాడేరు పట్టణం మీదుగా వెళుతున్న సందర్భంలో పాడేరు పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డుకి ఇరువైపులా చెరో 50 o50 అడుగులతో కూడిన రోడ్డు నిర్మాణా పనులు చేపట్టేందుకు, జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య అదిగా మించేందుకు రోడ్డుకు ఇరువైపులా అక్రమంగా నిర్మించిన కట్టడాలనుతొలగించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, రెవిన్యూ, పొలిష్ అధికార్లు, ఆర్ అండ్ బి, అధికార్లు నోటీసులు జారీచేస్తు 15 రోజుల వ్యవధిలో దుకాణాల ఖాళీ చేయాలని ఆటో ద్వారా ప్రచారం కూడా చేశారు. దీంతో దీర్ఘకాలిక సమస్య పరిష్కారం కాబోతుందని ఎన్నో అంశాలు పెట్టున వారి ఆశలు ఆదిలోనే హంతం చేసే దిశగా ప్రస్తుత కూటమి ప్రభుత్వ గిరిజన ప్రాంతంలో ఏలుతున్న వారు గతంలో వైసీపీ



నాయకులు మాదిరిగా ఇప్పుడు మరల రాజకీయ ఒత్తిడి తీసుకొస్తూ ఏకంగావర్తక సంఘం పెద్దలను అమరావతికి తీసుకొని వెళ్ళి అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం గిరిజన ప్రజల పక్షాన నిలబడి పాడేరు పాట్నణ ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తుందనీ భావించిన నేపథ్యంలో వర్తక సంఘం నేతలను తోడ్కొని వెళ్తారని తెలిసిఅసహించుకొంటున్నారు . వర్తక సంఘం పక్షాన నిలబడి పాడేరు పాట్నణ అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యను పక్కన పెడుతున్నా వారిని తక్షణమే గిరిజన ద్రోహులుగా ముద్రవేయాలని , రాబోయే రోజుల్లో వీళ్ళను ఏజెన్సీలో నిలువ నీడ లేకుండా చేయాలని, ప్రజా సంఘాల, జె ఏ సి నేతలు, గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాల నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తాతున్నారు. ఇప్పటికైనా గిరిజన ప్రాంత కూటమి ప్రభుత్వ నేతలు గిరిజనుల పక్షాన నిలబడతారో, లేక గిరిజనేతరుల పక్షాన నిలబడుతారో వేచిచూడాల్సిందే....

### గురుకుల అవుట్సోర్సింగ్ అధ్యాపకులు ఉపాధ్యాయుల

# సమస్య ప్రభుత్వం పరిష్కరించాలి

**పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు**

**పాడేరు నవంబర్ 23సూర్య న్యూస్:** పాడేరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశంలో శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు



మాట్లాడుతూ... ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్నటువంటి గురుకుల పాఠశాల మరియు కళాశాలల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు మరియు అధ్యాపకులు గా పనిచేస్తున్న ఉద్యోగులు గత ఎనిమిది రోజులుగా ఐటీడీఏ లో చేపడుతున్న నిరాహారదీక్ష కనీసం ప్రభుత్వం స్పందించడం లేదని శాసన సభ్యులు మండిపడ్డారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో తొమ్మిది గిరిజన గురుకుల పాఠశాలలు మరియు ఎనిమిది గిరిజన గురుకుల కళాశాలలు ఉండగా మొత్తం 4000 మంది విద్యార్థులు ఉన్నారు గత వారం రోజులుగా ఉపాధ్యాయులు వారియొక్క డిమాండ్ లపై చేస్తున్నా రీలే నిరాహార దీక్షలు చేపట్టడం ద్వారా విద్యార్థులకు విద్యబోధనలు లేకపోవడంతో చదువుకి దూరం అవుతున్నారు, ఉపాధ్యాయులు చేపడుతున్న న్యాయపరమైన డిమాండ్స్ లకు ప్రభుత్వం చొరవతీసుకుని వారి యొక్క సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు విద్యను అందించే విధంగా చొరవ తీసుకోవాలని ప్రభుత్వనికి కోరారు,బి అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు అందరికీ కాంట్రాక్ట్ ఉపాధ్యాయులుగా తీసుకుని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

### కించూరు సర్పంచ్ ని పరామర్శించిన

# ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు



**పాడేరు నవంబర్ 23సూర్య న్యూస్:** పాడేరు మండలం కించూరు పంచాయితీ సర్పంచ్ వంతాల. రాంబాబు అనారోగ్యనికి గురై పాడేరు ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్సా పొందుతున్నా విషయం తెలుసుకున్న శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు హాస్పిటల్ లో వెళ్లి సర్పంచ్ రాంబాబు నీ పరామర్శించి ధైర్యాన్ని చెప్పి ఆరోగ్య క్షేమాలు గురించి అడిగి తెలుసుకున్నారు వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు, సర్పంచ్ త్వరగా కోలుకుని పంచాయితీ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

## వాడపల్లి వెంకన్న ఆలయానికి లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు

**ఆత్రేయపురం నవంబర్23 సూర్య న్యూస్:** వాడపల్లి ఏడువారాల వెంకన్న ఆలయానికి శనివారం లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. ఏడు వారాలు ఏడు ప్రదక్షిణాలు చేస్తే చాలు కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవముగా పిలవబడుతున్న కోనసీమ తిరుమల తిరుపతి వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం వేల సంఖ్య నుండి లక్ష వరకు భక్తులు తరలివచ్చారు. కార్తీక మాసంలో అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. వేకువజామున తెల్లవారులు మూడు గంటల నుండి ఆలయంలో భక్తులు బారులు తీరారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలు తో స్వామివారిని మేలుకొలిపి హారతి ఇచ్చి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. సుధీర ప్రాంతాల నుండి కాలనడకన నడిచి వచ్చి వారి మొక్కులు చెల్లించుకున్నారు. మరి కొంతమంది భక్తులు వారి వారి వాహనాలలో ఆలయానికి చేరుకోగా ప్రభుత్వం అధికారులు శనివారం ప్రత్యేక బస్సులు వాడపల్లికి నడిపారు. ముందుగా విశిష్ట గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం ఆలయం చుట్టూ గోవిందా గోవిందా అంటూ ఏడు ప్రదక్షిణాలు చేశారు. ఆ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని వారి ముక్కు బడులను చెల్లించుకున్నారు. తమ కోర్కెలు స్వామివారి తీరుస్తున్నారని ఇంతటి దూరం వచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నామని భక్తులు వివరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ పర్యవేక్షణలో ఆత్రేయపురం ఎస్సై రాము సిబ్బంది భక్తులకు ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా దొంగ తనాలకు గురికాకుండా ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలు పరిశీలిస్తూ నిఘా ఉంచారు.

### దొమ్మేరులో ప్రారంభమైన...

# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**కొవ్వూరు నవంబర్ 23 సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం దొమ్మేరు లోని శివాలయం వీధి 12 వ వార్డు, దేవి కాలనీ,గణేష్ కాలనీ, బస్టాండ్ సెంటర్ లలో నాయకులు మరియు కార్యకర్తల సహకారంతో రాత్రి 10 గంటల వరకు విజయవంతంగా జరిగింది ప్రజలు మరియు కార్యకర్తల నుండి విశేషమైన స్పందన లభించింది ఎంతోమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నమోదు చేసుకున్నారు. నమోదు చేసుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ కార్యక్రమం ఇంకా కొనసాగుతుంది ఇంకా ఎవరైనా ఉంటే నమోదు చేసుకోగలరు అని దొమ్మేరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కె. వి. కె రంగారావు తెలిపారు మరియు ఈ రోజు రెండో వార్డ్ లోనే సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంటింటికి జరుగుతూ ఉన్నాయి అని అన్నారు.




# అదానికి తో రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దు చేయాలి

**పాడేరు జిల్లా కేంద్రం లో సి.పి.ఎం పార్టీ నిరసన...అవినీతి రాకాసి బొమ్మ దగ్ధం ను అడ్డుకున్న పోలీసులు**

**పాడేరు నవంబర్ 23 సూర్య న్యూస్:** అదానీ గ్రూప్ తో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఒప్పందాలను రద్దు చేయాలని పాడేరు జిల్లా కేంద్రం లో సి.పి.ఎం పార్టీ కమిటీ ఆధ్వర్యం అవినీతి రాకాసి దిష్టి బొమ్మ దగ్ధం కు సి.పి.ఎం పార్టీ నిరసన కార్యక్రమం నిర్వహించింది. సి.పి.ఎం పార్టీ కార్యాలయం నుండి అర్.టి.సి కాంప్లెక్స్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కాంప్లెక్స్ దగ్గర అవినీతి రాక్షసి దిష్టిబొమ్మ దగ్గాన్ని పోలీస్ లు అడ్డుకున్నారు. అనంతరం సి.పి ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స మాట్లాడుతూసైకి రాష్ట్రలా నుండి డిస్కాములు విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునేందుకు అదానీ గ్రూపు భారీముడుపులు చెల్లించిందని, అమెరికా కోర్టులో వ్యాజ్యం నమోదు నేపథ్యంలోఈ అంశంపై సిటింగ్ న్యాయమూర్తితో విచారణ జరపాలని,ఇతర నిందితుల అరెస్టుకు, అలాగే ముడుపులు పొందిన వారి పేర్లు,వివరాలను అమెరికా ప్రభుత్వం నుండి తెప్పించడానికి దౌత్యపరమైన చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తునమని అన్నారు. గౌతమ్ అదానీ, మరో ఏడుగురు నిందితులు 'సెకి' నుండి ఆంధ్రప్రదేశ్ డిస్కాములు 7 గిగావాట్ల సౌర విద్యుత్కొనుగోలు ఒప్పందం చేయడానికి 2019–24 మధ్య అధికారంలో వున్న వారికి 2029 వేల కోట్లు ముడుపులు చెల్లించినట్లు అమెరికాలోని తూర్పు న్యూయార్క్ జిల్లా కోర్టులో ( సిఆర్ నెం. 24- సిఆర్ – 433, తేదీ 2024 అక్టోబర్ 24) కేసు నమోదైంది. సెకి నుండి విద్యుత్ కొనుగోలుకు రాష్ట్ర డిస్కాములు చేసుకున్న ఒప్పందం రాష్ట్రానికి నష్టదాయకమని తొలి నుండి




సిపిఎం వ్యతిరేకించడం, దాన్ని రద్దు చేయాలని కోరుతున్నామని, విద్యుత్ నియంత్రణ మండలి జరిపిన పబ్లిక్ హియరింగ్ లోనూ సి.పి ఎం పార్టీ ప్రతినిధులు ఆయా సందర్భాల్లో ఈ అంశాన్ని లేవనెత్తుతూనే ఉన్నారని. సదరుఒప్పందాన్ని విద్యుత్ ఉద్యోగులు, సాధారణ ప్రజలు కూడా వ్యతిరేకించా రని 2019–20 మధ్య సెకి ఒప్పందమే గాక రాష్ట్రంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్లాంట్లు, విశాఖలో డేటా సెంటర్, గంగవరంపోర్టు వంటి వివిధ ప్రాజెక్టులను అదానీ గ్రూపు సంస్థలతో నాటి ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుని ప్రభుత్వ ఆస్తులను, ప్రజలసంపదను వారికి ధారాదత్తం చేసిందని సుమారు 73వేల కోట్లు రూపాయల భారాలు ప్రజలపై మోపడానికి పాలకులు కుట్ర చేశారని అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా లో పెద్దబిడ్డ,గుజ్జెలి,ఎర్రవరం,రైవడ తదితర ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదానికి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతినీ నాటి ప్రభుత్వం మంజూరు చేసిందని అదానీ గ్రూపు ఆర్థిక అక్రమాలకు పాల్పడుతోందని గతంలో హిండెన్బర్గ్ నివేదిక కుండబద్దలు కొట్టిందని. అధికారంలోవున్న వారికి భారీగా ముడుపులు చెల్లించిందని ,ఇప్పుడు ఏకంగా కోర్టులో కేసు నమోదైందని. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలప్రయోజనాలు కాపాడేందుకు కింద చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని. అన్నారు ప్రధానంగా అదానీ గ్రూపుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలన్నింటినీ రద్దు చేసుకోవాలి. వారికి కేటాయించిన భూముల్ని, ప్రజల సంపదను వెనక్కి తీసుకోవాలి. విశాఖ డేటా సెంటర్ను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలి. లంచాలు తీసుకున్న అవినీతిపరుల పేర్లు, వివరాలను అమెరికా ప్రభుత్వం నుండి పొందడానికి కేంద్ర ప్రభుత్వం ద్వారాదౌత్యపరమైన చర్యలు వెంటనే చేపట్టాలి. గౌతమ్ అదానీని, ఇతర నిందితులను వెంటనే అరెస్టు చేయాలి. పై చర్యలు తీసుకోవడం ద్వారా మీ ప్రభుత్వం అవినీతి నిర్మూలనకు కట్టుబడి వున్నట్లు రుజువు చేసుకుంటుందని ఆశిస్తున్నాను. తద్వారా రాష్ట్ర సంపదను కాపాడాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం పార్టీ నాయకులు ఎస్. ధర్మాన పడల్, జీవన,కార్తీక్, పాంగి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# మహిళ ల అభివృద్ధికి చేయూత

### ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థులు

**పామిడి నవంబర్ 23 సూర్య న్యూస్** మండల పరిధిలో గజలం పల్లి గ్రామ సమీపంలో ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో మహిళల అభివృద్ధికి చేయూతనందించే






విధంగా పామిడి మండలం గజరాంపల్లి గ్రామం నందు ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమను శనివారం గార్లదిన్నె ఏపీ మోడల్ స్కూల్ 10 విద్యార్థులు ఇంటర్మీడియట్ స్టూడెంట్స్ ఉపాధ్యాయులు సందర్శించారు పరిశ్రమలో ఉన్నటువంటి మిషన్లు, మిషనరీలు, ఐరన్ సెక్షన్ క్వాలిటీ సెక్షన్ జనం చేయడానికి క్యాంటీన్ ఇలా ఫ్యాక్టరీలో వర్క్ చేస్తున్నటువంటి అన్ని క్షుణ్ణంగా చూసి విద్యార్థులు ఆనందం వ్యక్తం తెలియజేస్తూ ఉపాధి కోసం ఎక్కడో ఇతర రాష్ట్రాలకు వెళ్లిన రోజులు ఉన్నాయని పనికి పోతే గాని పూట గడవని స్థితిలు ఉన్నాయని ఇప్పుడు స్థానికంగా నియోజకవర్గ జిల్లా ప్రజల కోసం ఇక్కడ ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ముఖ్యంగా మహిళలకు చేయుచునందించాలని ఫ్యాక్టరీ నిర్మించినందుకు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాకే సతీష్, ఉపాధ్యాయులు ఒకేషనల్ నరసింహామూర్తి,టీచర్స్ అరుంధతి, జ్యోతి 10 వ తరగతి విద్యార్థులు ,ఇంటర్మీడియట్ స్టూడెంట్స్, ప్రొడక్షన్ మేనేజర్ అశోక్, అకౌంట్టెడ్ పవన్, క్వాలిటీ ఇన్చార్జి నారాయణ, మెకానిక్ బాషా, క్వాలిటీ మేనేజర్ చిధానంద్ , రిసెప్షన్ అప్సనా, సుధాకర్ రంగా సుధా వెంకటేష్,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

### వచ్చే జనవరి ఒకటవ తేదీ నాటికి 18 ఏళ్లు నిండుతున్న యువత

# తమ ఓటును నమోదు చేసుకోండి

### ఆదివారం కూడా ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

### ఎస్టీబిసి కళాశాలలోని 35, 36, 37, 38, 39, 40 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్ డే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు నవంబరు 23 సూర్య న్యూస్** వచ్చే జనవరి ఒకటవ తేదీ నాటికి 18 ఏళ్లు నిండుతున్న యువత ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో తమ ఓటును నమోదు





చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. శనివారం "స్పెషల్ సమ్మరీ రివిజన్-2025" లో భాగంగా కర్నూలు అర్బన్ పరిధిలోని స్థానిక ఎస్టీబిసి కళాశాలలోని 35, 36, 37, 38, 39, 40 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్ డే (ప్రత్యేక ఓటరు నమోదు) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్-2025 లో భాగంగా శని, ఆది వారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు..అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొత్తగా ఓటరు నమోదు తో పాటు తొలగింపులు, పేరు, చిరునామా మార్పు కోసం బిఎల్వో లకు దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు.ఎస్టీబిసి కళాశాలలోని 35, 36, 37, 38, 39, 40 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపెయిన్ డే ను పరిశీలించి, ఫారం-6, ఫారం-7, ఫారం-8 ఇప్పటి వరకు ఎన్ని వచ్చాయి ? తాత్కాలికంగా షిఫ్ట్ అయిన వారిని ఏ ఫామ్ ద్వారా షిఫ్ట్ చేస్తారు ? శాశ్వతంగా షిఫ్ట్ అయ్యే ఓటర్లను ఏ ఫామ్ ద్వారా వారిని బదిలీ చేస్తారు ? డెత్ కేసులకు సంబంధించి ఏ ఫారం ద్వారా వారిని తొలగిస్తారు ? అదే విధంగా సమ్మరీ రివిజన్ లో భాగంగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అని కలెక్టర్ బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. డెత్ కేసులకు సంబంధించిన ఓటర్ల తొలగింపులో డెత్ సర్టిఫికెట్, ఇంటి పక్కన ఉన్న వారి పంచనామా అన్నీ జాగ్రత్తగా తీసుకొని వెరిఫై చేసుకొని వారిని తొలగించాలన్నారు. ఓటర్ల ముసాయిదా ఓటర్ల జాబితా-2025 లో భాగంగా అక్టోబరు 29వ తేది నుండి నవంబరు 28వ తేది వరకు తాత్కాలిక షిఫ్ట్, శాశ్వత షిఫ్ట్, డెత్ ఓటర్లకు సంబంధించి వచ్చిన క్లెయిమ్స్ ను డిసెంబరు 24వ తేది లోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, కర్నూలు అర్బన్ తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఎస్టీబిసి కళాశాల ప్రిన్సిపల్ డా.ఆర్.ప్రశాంతి సామ్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ఆటలతో... మానసిక, శారీరకు ఉల్లాసం

### భాష్యం స్కూల్లో ప్లే ఐటమ్స్ ను ప్రారంభించిన డీఎస్పీ సురేంద్రబాబు

**ఎమ్మిగనూరు టౌన్ నవంబర్ 23 సూర్య న్యూస్** విద్యార్థులకు ఆటల వల్ల మానసిక, శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయని ఎమ్మిగనూరు డీఎస్పీ సురేంద్రబాబు అన్నారు. శుక్రవారం



పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం ఎలిమెంటరీ స్కూల్లో సీఈవో అనిల్ కుమార్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో విద్యార్థులు ఆటలాడుకోవటానికి నూతనంగా ఏర్పాటు చేసిన ప్లే ఐటమ్స్ ను డీఎస్పీ సురేంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కింద స్థాయి నుంచే విద్యతో పాటు వారిలో శారీరక శక్తిని పెంచే విధంగా చూడాలన్ని చెప్పారు. విద్యార్థులకు క్లాసులతో పాటు ప్రత్యేక సమయం ఇచ్చి వారిని ఆటలు ఆడుకోవటానికి ప్లేఐటమ్స్ ఏర్పాటు చేయటం చాల సంతోషంగా ఉందని తెలిపారు. ప్లే ఐటమ్స్ దగ్గర పిల్లలతో పాటు ఉపాధ్యాయులు ఉండేల చూసుకోవాలని సూచించారు. పిల్లలను చూస్తుంటే నా చిన్ననాటి బాల్యం గుర్తుకు వస్తోందని, అయితే అప్పుడు మాకు ఎలాంటి సౌకర్యాలు లేకున్నా కష్టపడి చదువుకున్నామని, ఇప్పుడు అన్ని వసతులు విద్యార్థులకు ఉన్నాయని బాగా చదువుకోవాలని చెప్పారు. పిల్లలకు కింది స్థాయి తరగతి నుంచే భోధన అర్థం అయ్యేల బోధించాలని పేర్కొన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ మాచాని కవిత డిఎస్పీ సురేంద్రబాబు, కోసిగి సీఐ మంజునాథలకు శాలువ కల్పి, జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే ర్యాలీ శివకేశవ ఆలయాలు

## వేలాదిగా తరలివచ్చి దర్శించుకుంటున్న భక్తులు

**ఆత్రేయపురం నవంబర్23 సూర్య న్యూస్:** 5 బుధవారాలు చేస్తే చాలు కోరిన కోర్కెలు తీర్చే ప్రముఖ పుణ్యక్షేత్రం ముందు







పురుసురూపం వెనకాల స్త్రీ రూపం కలిగిన శ్రీ స్వయంభు శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఉమా కమాండలేశ్వర స్వామి ఆలయాలకు శనివారం భక్తులు వేలాదిగా తరలివచ్చారు. అనంతరం ఆలయం వారి ఏర్పాటుచేసిన అన్నదానాన్ని స్వీకరించారు. ఈ ఆలయ మహిమ తెలిసినవారు, కచ్చితంగా ఆ కేశవ స్వామి దర్శించాల్సిందేనని భక్తులు చెప్తూ ఉంటారు. ఈ జగన్మోహిని కేశవ స్వామి ఎదుటి ఉమా కమండలేశ్వర స్వామిగా స్వయంభుగా వెలిశారు. అయ్యప్ప స్వామి ఎలా జన్మించాడు ఈ జగన్మోహిని శ్రీ కేశవ స్వామి చరిత్ర వింటే చాలు. చరిత్ర ప్రకారం విష్ణుమూర్తి మోహిని అవతారం ఎత్తి అయ్యప్ప స్వామి కి జన్మనిచ్చాడు అని చెప్తూ ఉంటారు. అనంతరం జన్మనిచ్చి వెళుతుండగా ఆ పరమశివుడు మోహిని వెనకాల పడతాడు, ఇది గమనించిన ఆ విష్ణుమూర్తి వెనక తిరిగి చూడగానే ఆ శివుడు స్వయంభు గా శివలింగంగా మారి అక్కడే ఉండిపోతాడు. ఆ విష్ణుమూర్తి మోహిని అవతారంలో ఉన్న స్వామి ఆయన ఎదుట స్వయంభూసిలగా వెలిశాడు. ఆ శివలింగం పైన ఎంత అభిషేకం చేసిన ఆ అభిషేకం అక్కడే ఇంకిపోవడం ఒక అద్భుతాన్ని కనిపిస్తుంది. అలాగే ఎదురుగా వెలసిన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి పాదాల మధ్య నుండి ఎప్పుడు గంగ ప్రవహిస్తూనే ఉంటుంది. ఇటువంటి దేవలయాలు విగ్రహాలు ఎక్కడ ఏ ప్రపంచంలో లేదు అని దర్శించుకున్న భక్తులు చెబుతూ ఉంటారు. ఈ ఆలయాలకు సుధీర ప్రాంతాల నుండి వచ్చి ప్రముఖులు వ్యాపారవేత్తలు సినిమా హీరోలు ఉద్యోగులు రాష్ట్ర స్థాయి అధికారులు దర్శనం చేసుకుంటూ స్వామి వారిని మొక్కుకుంటారు. ఈ ఆలయ అన్నదాన అభివృద్ధికి విరాళాలు దాతలు అందజేస్తున్నారు. ఆల ఈవో భాగవతుల వెంకట రమణమూర్తి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో

# మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్‌కు గాయాలు



**కొవ్వూరు నవంబర్ 23 సూర్య న్యూస్ :** కొవ్వూరులో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏలూరు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ నెహ్రూ స్వల్పంగా గాయపడ్డారు కొవ్వూరు ఆంధ్ర సుగర్స్ సమీపంలో నెహ్రూ ప్రయాణిస్తున్న కారును లారీ ఢీకొట్టింది ఈ ప్రమాదంలో కారు నుజ్జు నుజ్జు కాగా కారులో ప్రయాణిస్తున్న అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ నెహ్రూకు స్వల్ప గాయాలయ్యాయి ప్రమాదం జరిగిన ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని ఆయనను ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు .

# పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులు అరెస్టు



**చాగల్లు నవంబర్ 23 సూర్య న్యూస్ :** తూర్పు గోదావరిజిల్లాలోని కొవ్వూరు అసెంబ్లీ పరిదీ లో ఉన్న చాగల్లు మండలం బ్రాహ్మణగూడెం శివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం మధ్యాహ్నం తన సిబ్బందితో కలసి చాగల్లు ఎస్సై కే. నరేంద్ర వెళ్లి దాడి చేసారు పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుండి రూ.2,100 నగదు స్వాధీన పరచుకొని, వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు .

# గ్రామీణ కృషి అనుభవ శిబిరం

**జగ్గయ్యపేట నవంబర్23 సూర్యన్యూస్** పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో" గ్రామీణా పని అనుభవ కార్యక్రమం" లో భాగంగా బాపట్ల వ్యవసాయ




కళాశాల విద్యార్థులు పసుపు రంగు మరియు నీలం రంగు గల జిగురు అట్టలను పొలంలో ఉంచడం వలన తామర పురుగులు,పెను బంక మరియు తెల్లదోమ నియంత్రించడానికి దోహద పడతాయని రైతులకు తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులు హర్ష వర్ధన్ రెడ్డి, ఖలీల్,ఆంజనేయులు,దుర్గాప్రసాద్, బాలకోటి రెడ్డి రైతులకు అవగాహన కల్పిస్తూ వారి మన్నలను పొందారు ఇందులో శ్రీనివాస్ రావు, రామకృష్ణ మరియు పలువురు రైతులు పాల్గొని జిగురు అట్టల వలన కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు. గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఈ ప్రాంత వ్యవసాయ క్షేత్రాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నట్లుగా ఆ గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# కళ్యాణ మండపం హక్కులన్నీ మాకే ఉన్నాయి

### కమిటీ సభ్యులు

**పామిడి నవంబర్ 23 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి బహుశా క్షేత్ర కళ్యాణమండపం కమిటీ సభ్యులకు హక్కు లేదు దేవాలయానికి హక్కుని శనివారం దేవాలయ



శాఖ అధికారులు కమిటీ సభ్యులు వాగ్వాదానికి దిగారు అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ 1971 సంవత్సరమున బేగారి సత్రం అనే సత్రం శిథిలాస్థితిలో ఉన్న ఇప్పుడు భవసార్ క్షత్రియ సమాజ్ సభ్యులు కళ్యాణ మండపం కొరకు అప్పటి శిథిలావస్థితిలో ఉన్న సత్రమును కళ్యాణమండపం గా కట్టడానికి చందాలు వసూలు చేసి కష్టపడి కట్టడం జరిగింది 1974లో ఎండోమెంట్ ఆధీనంలో వెళ్ళినది అప్పటినుంచి ఇప్పటివరకు భవసార్ క్షత్రియ భవన్ అనే కమిటీ ద్వారా ఎల్ఎస్ నారాయణరావు కమిటీ స్థాపించి ఆ కమిటీ ద్వారానే హౌస్ టాక్స్ లు కరెంట్ బిల్లులు కడుతూ గత 50 సంవత్సరాలు నుంచి హక్కు అనుభవంలో ఉన్న కళ్యాణమండపం ని ఈరోజు ఎండోమెంట్ వారు 30000 షాపింగ్ కాంప్లెక్స్ బాడిగలు వస్తున్నాయని ఇది ఎండోమెంట్ స్థలంలో మీరు కట్టారని రావడం జరిగింది దౌర్జన్యంగా అధికారులతో మమేకమై స్వాధీనపరచుకొనుటకు వచ్చినారు కళ్యాణ మండపం మరియు కాంప్లెక్స్ కట్టడానికి ఎండోమెంట్ ద్వారా ఒక్క రూపాయి కూడా ఇచ్చిన దాఖలాలు లేవు కానీ ఎండోమెంట్ అధికారులు దీనికి భవసార్ క్షత్రియ సభ్యులందరూ వ్యతిరేకం తెలపడం జరిగింది. అయినా కూడా వారు ప్రభుత్వ ఉత్తర్లంటూ ఏ ఒక్క వ్యక్తి ఆధీనంలో లేదు ఆ సపరేట్ కమిటీ ద్వారా కరెంట్ అకౌంట్ ద్వారా హౌస్ టాక్స్ లు కరెంట్ బిల్లు బ్యాంకులో లావాదేవీలతోనే నడుస్తున్నది కానీ ఎండోమెంట్ అధికారులు స్వాదినపరచుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు ఇది హిందువులగా వ్యతిరేకంగా ఓ కమ్యూనిటీకి ద్రోహం చేసే విధంగా ముందుకు వెళ్తున్నారు ఏది ఏమైనా హిందూ ధర్మాన్ని పాటించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# గుంతకల్లులో రెచ్చిపోతున్న పేకాట రాయుళ్లు

**గుంతకల్లు నవంబర్ 23 సూర్య న్యూస్ :** గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఆంథోని స్ట్రీట్, కూరగాయల మార్కెట్ దగ్గర గుంతకల్లుకు చెందిన ఆరు మంది



వ్యక్తులు పేకాట ఆడుతుండగా, వారిపై మెరుపు దాడులు నిర్వహించి 6 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి నగదు 59,350/- రూపాయలను సీజ్ చేశారు. గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఒకటవ పట్టణ సీఐ మనోహర్ హెచ్చరించారు.

# గిరిజన గురుకుల గురువులకు సమాన పనికి సమానవేతనం ఇవ్వలి

## కేంద్రకమిటి సభ్యులు దండకారణ్య ఉద్యోగ సమితి ఎస్ మాణిక్యం

**పాడేరు నవంబర్ 23 సూర్య న్యూస్:** గిరిజన గురుకుల అధ్యాపక ఉపాధ్యాయులు పాడేరు ఐ.టీ.డి.ఏ ఎదురుగా చేస్తున్న న్యాయమైన పోరాటానికి దండకారణ్య ఉద్యోగ సమితి,దండకారణ్య విమోచన సమితి,దండకారణ్య విద్యార్థి సమితి నాయకులు వెళ్లి సంఘీబావం ప్రకటించారు. ఈ సందర్భంగా కేంద్రకమిటి సభ్యులు దండకారణ్య ఉద్యోగ సమితి ఎస్ మాణిక్యం మాట్లాడుతూ గురుకుల గురువులు చేసే న్యాయమైన భవిష్యత్ పోరాటానికి కూడ మా సంపూర్ణ మద్దతూ ఉంటుందని , గిరిజన గురుకుల పాఠశాల కళాశాలల్లో పని చేస్తున్న గురువులకు సమాన పనికి సమానవేతనం ఇవ్వలని డిమాండ్ చేశారు. మంచి సమాజాన్ని నిర్మించాలంటే గురువులది ప్రధాన పాత్రాని అలాంటి గురువులకు రోజు వారి కూలీలకు ఇచ్చే జీతం కంటే దయనీయంగా రూ.9000/-, 10,000/- రూపాయలు నెలసరి జీతమిచ్చి పాలక యంత్రాంగం శ్రమదోపిడికి పాల్పడుతూన్నారానిఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న అధ్యాపక, ఉపాధ్యాయా మనోభావాలను గౌరవించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞాప్తి చేశారు. ఈ కార్యక్రమానికి దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షులు



కోడా. ఆనందరావు, ముఖ్య కార్యదర్శి ధనుంజయ్, కార్యదర్సులు, రాజాబాబు, సమన్వయ కర్తలు మోహిని, ఆనందకుమారి, ప్రభాకర్ దండకారణ్య విమోచన సమితి నాయకులు కవడం కాసులమ్మ, వెంకాయమ్మ, దండకారణ్య విద్యార్థి సమితి నాయకులు ప్రసాద్,నందిని తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం 24 నవంబర్, 2024

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సూపర్వైజర్.... సుమిత్రమ్మ

**తుగ్గలి నవంబర్ 23: సూర్య న్యూస్** తుగ్గలి మండలంలోని రాంకొండ గ్రామంలో స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని తుగ్గలి సెక్టార్ సూపర్వైజర్ సుమిత్రమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు.



అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సుమిత్రమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో విధులు నిర్వర్తిస్తున్న అంగన్వాడీ టీచర్లు,ఆయాలు ప్రతిరోజు తప్ప కుండా సమయపాలన పాటించాలని, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు ఆటపాటలు నేర్పిస్తూ ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రానికి వచ్చేలా చేయాలని,అదేవిదంగా పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ పౌష్టిక ఆహారం,బాలామృతం అందించాలని,గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందిస్తున్న బాల సంజీవని కిట్లు తప్పనిసరిగా అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాంకొండ అంగన్వాడీ కేంద్రం కార్యకర్త జి.సరళ,అంగన్వాడీ ఆయా సుంకులమ్మ మరియు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన వారు ఓటర్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోవాలి... తహసిల్దార్ రమాదేవి

**ఓటర్ నమోదు క్యాంపెయిన్ పరిశీలించిన తహసిల్దార్**

**తుగ్గలి జడ్పీ హైస్కూల్ మధ్యాహ్న భోజన మెనూ పరిశీలించిన ఎమ్మార్వో**

**తుగ్గలి నవంబర్23 సూర్య న్యూస్** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు సచివాలయ సిబ్బందితో కలిసి రెండు రోజుల పాటు ఓటరు జాబితా నమోదు ప్రక్రియను కార్యక్రమాన్ని శనివారం రోజున ప్రారంభించారు.





మండల కేంద్రమైన తుగ్గలి లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు క్యాంపెయిన్ ను తుగ్గలి తహసిల్దార్ రామాదేవి పరిశీలించారు.పోలింగ్ స్టేషన్ 108,109,110 మరియు 111 లలో ఓటర్ జాబితాను తనిఖీ చేశారు. అనంతరం ఎమ్మార్వో మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితా కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలియజేశారు.శని మరియు ఆదివారాలలో రెండు రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్వో తెలియజేశారు.అనంతరం తుగ్గలిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల యందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథక మెనూను పరిశీలించారు.మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆమె ఉపాధ్యాయులకు మరియు నిర్వాహకులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ నవీద్ పటేల్,వెల్ఫేర్ అసిస్టెంట్ మోహన్,వెటర్నరీ అసిస్టెంట్ వంశీ,డిజిటల్ అసిస్టెంట్ అశోక్,ఫిజికల్ డైరెక్టర్ చందు నాయక్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య సాయి బాబా99వ జన్మదిన వేడుకలు



**చిలమత్తూరు రూరల్ నవంబర్ 23 సూర్య న్యూస్** మండల పరిధిలోని సత్యసాయి బాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయిబాబా వారి 99 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది భక్తులకు అన్నదానం మరియు సాయిబాబా వారి చిత్రపటంను భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి భజనలతో ఊరేగింపు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చిలమత్తూరు మండలం సత్యసాయిబాబా ట్రస్ట్ వారు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## మంత్రి తో కలిసి తాళ్లూరి కి నివాళులు అర్పించిన కావలి ఎమ్మెల్యే





**దగదర్తి నవంబర్ 23 సూర్య న్యూస్** దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారితో కలిసి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి దగదర్తి మండలానికి చెందిన నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ మాజీ చైర్మన్ తాళ్లూరు రమణయ్య నాయుడు గారికి శనివారం నివాళులు అర్పించారు. దగదర్తిలోని వారి నివాసానికి చేరుకొని రమణయ్య నాయుడు గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ని కలిసిన గోరంట్ల బీజేపీ నాయకులు



**గోరంట్ల నవంబర్ 23 సూర్య న్యూస్** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకల లో పాల్గొన్న అనంతరం రాష్ట్ర విద్య వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ని సత్యసాయి జిల్లా పార్టీ కార్యాలయం నంద జిల్లా అధ్యక్షుడు జివిఎం శేఖర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు , అలాగే పూల మొక్కని అంద జేశారు, ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, గోరంట్ల మండల బిజెపి సభ్యత ప్రముఖ్ బోయ లక్ష్మీనారాయణ , తదితరులు పాల్గొన్నారు

## నాణ్యమైన మద్యాన్ని అందించేందుకు...
# అధునాతన టెస్టింగ్ యంత్రాల ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబరు 23 సూర్య న్యూస్** రాష్ట్రప్రభుత్వం అధునాతన టెస్టింగ్ యంత్రాల ద్వారా పరీక్షలను నిర్వహించి నాణ్యమైన మద్యాన్ని అందించేలా చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కాంప్లెక్స్ లో ఉన్న రీజినల్ ఎక్సైజ్ లేబరేటరీని కలెక్టర్ సందర్శించారు.. కొత్తగా వచ్చిన టెస్టింగ్ మిషినరీ, ఇన్స్ట్రుమెంట్ ల ద్వారా లాబోరేటరిలో జరుగుతున్న అన్ని రకాల పరీక్షలు, టెస్టింగ్ పద్ధతులు, రిపోర్ట్ లు పొందుపరిచే వివరాలు, పరికరాల పని తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు డిస్టిలరీస్ లో తయారయ్యే మద్యం నాణ్యతను, పరిమాణాన్ని పరిశీలించేందుకు ప్రభుత్వం గ్యాస్ క్రొమోటోగ్రఫీ, అటామిక్ అబ్జార్షన్ స్పెక్ట్రోస్కోపీ (ఏఏఎస్) యంత్రాలను ఏర్పాటు చేసిందన్నారు..బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం ఈ యంత్రాల ద్వారా మద్యం నాణ్యతను,పరిమాణాన్ని పరీక్షించడం జరుగుతోందన్నారు.. హయ్యర్ ఆల్కహాల్స్, కాపర్, లెడ్ లాంటి లోహాలు పరిమితి లోపు ఉన్నాయా లేదా పరీక్షించి నాణ్యమైన మద్యం ను





అందించడం జరుగుతోందన్నారు..నాణ్యమైన మద్యాన్ని అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ఈ విధమైన చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ సహాయ కమీషనర్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించారు. అంతకుముందు సహాయ కమీషనర్ కార్యాలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అసిస్టెంట్ కమిషనర్ హనుమంతరావు,ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, కెమికల్ ఎగ్జామినర్ హరిత, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రీ సర్వే సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలి

**మిగులు భూముల సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తాం**

**- ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**

**హొళగుంద నవంబర్ 23సూర్య న్యూస్:** గతంలో చేపట్టిన రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలను త్వరతగతిన పరిష్కరించాలని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హొళగుంద తహశీల్దారు, వీఆర్వో లను సూచించారు.శనివారం నాడు ఆయన మండల





పరిధిలోని గ్రామాల్లో పర్యటించి రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలపై రైతులతో విచారించారు. రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి ఇటీవల గ్రామ సభలు ఏర్పాటు చేసి రైతుల నుండి అర్జీలు స్వీకరించారు. గ్రామసభల్లో వచ్చిన అర్జీలను పరిశీలించి, విచారించి త్వరగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కొంత మంది రైతుల భూములు ఆన్లైన్ నందు మిగులు భూములుగా నమోదై ఉన్నాయని దశలవారీగా మిగులు భూమి సమస్యను పరిష్క రించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.మండల తాసిల్దార్ సతీష్, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## వాగ్దేవి ప్రిన్సిపాల్ కు డాక్టరేట్

**జగ్గయ్యపేట నవంబర్23 సూర్యన్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రీసెర్చ్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ సుధాకర్ నుండి వాగ్దేవి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ బుస్స సురేష్ శనివారం డాక్టరేట్ అవార్డు అం దుకు న్నారు. జగ్గయ్య పేట నుండి మెడిసినల్ ప్లాంట్స్ పరిశోధనలో బుస్సా సురేష్ మొదటి డాక్టరేట్ పొందారు. గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యా లయం నుండి విజయ వంతంగా పిహెచ్డి పూర్తి చేసిన సురేష్ ట్రైనోస్పోరా ఫార్మలి అనే కొత్త ఔషధ మొక్క ప్రయోజనాలను కనుగొన్నారు. యాంట ీఆక్సిడెంట్, యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్, యాంటీక్యాన్సర్ లక్షణాలు కలిగిన ఈ మొక్క వైద్య రంగానికి ఎంతో ఉపయోగపడుతుందని సురేష్ తెలిపారు. మార్గదర్శకులకు, కుటుంబ సభ్యులకు స్నేహితులకు ఆయన ధన్యవాదాలు తెలియజేసారు.



## వేగా జువెలరీస్ గ్రాండ్ ఎగ్జిబిషను ప్రారంభించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల నవంబర్ 23సూర్య న్యూస్** టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ నంద్యాలలో వేగ జువెలరీస్ ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని అలాగే నంద్యాల పట్టణ ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు హైదరాబాదులో కూడా తమ ఇంటి వద్దనే వేగ జువెలరీస్ మెయిన్ బ్రాంచ్ ఉందని నమ్మకానికి నిలువెత్తు రూపమే వేగ జువెలరీస్ అని పేర్కొన్నారు.. మేనేజర్ బాలు దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ త్వరలో నంద్యాల్లో బ్రాంచ్ ఏర్పాటు చేస్తామని ప్రజలకు చేరువ అయ్యందుకే ఈ గ్రాండ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని నంద్యాల ప్రజలకు సరసమైన ధరలకు నాణ్యమైన డైమండ్స్ %౮% గోల్డ్ ఆభరణాలు కొనుగోలు చేసి వేగా జువెలరీస్ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వేగా జువెలరీస్ మేనేజర్ టిడిపి కౌన్సిలర్లు,నాయకులు పాల్గొన్నారు.







## నిరంతరాయంగా విద్యుత్తు సరఫరాకు చర్యలు

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట నవంబర్ 23 సూర్యన్యూస్** నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు పట్టణాలకు,పల్లెలకు సరఫరా చేసేందుకు ప్రభుత్వం తగు చర్యలు చేపడుతున్నట్లుగా ఎమ్మెల్యే




శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ఆర్డిఎస్ఎస్ పథకం ద్వారా ఏర్పాటు చేయనున్న విద్యుత్ సరఫరా లైన్లను శనివారం తాతయ్య ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలో ఇప్పటివరకు త్రీఫేస్ లైన్ల ద్వారా కరెంటు సరఫరా చేస్తున్నారు. దీనివలన వర్షాలు గాలి దుమ్ములు వంటి సమయాల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ సమస్యను అధిగమించే విధంగా ప్రతి గ్రామంలో కూడా గతంలో ఉన్న త్రీఫేస్ లైన్ ను తొలగించి ఆ స్థానాల్లో సింగిల్ ఫేస్ లైన్ ఏర్పాటు చేసి నిరంతరం కరెంటు ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గంలోని మొత్తం 75 కిలోమీటర్ల 11 కెవి లైను సపరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో 100 కె.వి, 63 కెవి, 25 కేవి విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా ముందుగా వేదాద్రి గ్రామం తో పాటు షేర్ మహమ్మద్ పేట, అనిగండ్లపాడు, గుమ్మడిదూరు, పోలంపల్లి వంటి గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూములు కాపాడండి...!

**చోద్యం చూస్తున్న దేవాలయ అధికారులు..!**







**పామిడి నవంబర్ 23 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి కొంతమంది భూపకాసురులు దేవాలయ భూములు కబ్జా చేసి వేలకు వేలు సంపాదించుకుంటూ దేవాలయానికి బురిడీ కొట్టిన మహానుభావులు ఉన్నారు వెళితే పామిడి పట్టణంలో ఉన్నటువంటి కొంతమంది వైశ్యాసు వాల్మీకులు ముస్లిమ్స్ దేవాలయ భూములు కబ్జా చేసి ఏదేచ్ఛంగా విలాసాలకు అలవాటుపడుతూ సొంత భూముల అనుభవించుకుంటున్నారు ఇంత జరుగుతున్న దేవాలయ అధికారులు చోద్యం చూడటంపై అనుమానాలకు తావిస్తోంది ఏకంగా ఒక వ్యాపారి దాదాపు 40 అడుగులు వెడల్పు 20 పొడవు ఉన్న స్థలాన్ని కోదండరామస్వామి దేవాలయానికి చెందిన స్థలాన్ని కబ్జా చేస్తున్న ఎవరు గాని అడిగే నాథుడే లేకుండా పోయాడని భక్తాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పామిడి పట్టణంలో ఒక వ్యాపారి లక్షలు బాడుగలు తీసుకుం టూ చోద్యం చూస్తున్నాడు ఇలాంటి వ్యాపారిపై చర్యలు తీసు కొని దళారి వ్యవస్థ లేకుండా దేవాలయ ఆలయానికి ఆదా యం వచ్చేటట్లు చూసి దళారు వ్యవస్థ తీసేసి మధ్యతరగతి కుటుంబాలకు ఇవ్వాలని భక్తాతలు కోరుతున్నారు.

### తెలంగాణ డిజిపి చేతుల మీదుగా రెండు రివార్డులు అందుకున్న

# బయ్యారం ఎస్ఐ తిరుపతి


**మహబూబాబాద్ నవంబర్ 23 సూర్య న్యూస్:–** పోలీసు శాఖలో ఉత్తమ సేవలందించినదుకు బయ్యారం ఎస్ఐ తిరుపతికి తెలంగాణ డిజిపి జితేందర్ చేతుల



మీదుగా ఆదివారం డిజిపి కార్యాలయంలో వారి నుండి రెండు రివార్డులు అందుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్ డిపిఎస్ కేసులను 2024 సంవత్సరానికి దోషిగా నిర్ధారించడానికి చూపిన ఆదర్శప్రాయమైన పనికి అధికారుల నుండి రివార్డులు అందుకున్నట్లు తెలిపారు.డిజీపి చేతుల మీదుగా రివార్డులు పొందడం ఎంతో సంతృప్తినిచ్చిందని ఎస్ఐ తిరుపతి తేలిపారు.ఈ సందర్భంగా అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రాచకొండ కమీషనర్ మహేష్ భగవత్,ఇతర పోలీసు ఎస్పి స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బాలయ్యకు ఘన స్వాగతం పలికిన

# కూటమి నాయకులు





**చిలమత్తూరు రూరల్ నవంబర్ 23 సూర్య న్యూస్** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపరానికి విచ్చేస్తున్న సందర్భంగా టోల్గేట్ వద్ద కూటమి నాయకులు బాలయ్య బాబుకు ఘన స్వాగతం పలికారు అదేవిదంగా బేకరీ గంగాధర కు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు మండల టీడీపీ కన్వీనర్ రంగారెడ్డి గజమాలతో సత్కరించారు బేకరీ గంగాధర్ మరియు మండల , నందీశప్ప, ఎస్సీ యువనాయకత్వం జనసేన మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్ . వెంకటరమణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో పాడి గేదె మృతి

**మహబూబాబాద్ నవంబర్ 23 సూర్య న్యూస్:–** బయ్యారం మండలంలోని గంధంపల్లి పంచాయతీ పరిదిలో రైతు యార్లగడ్డ శివరామకృష్ణ రోజు మాదిరిగానే శనివారం కూడా



గేదెలు మేపటానికి తోలుకెళ్తుండగా మార్గ మధ్యలో వ్యవసాయ బావి మోటారు విద్యుత్ వైరు షాక్ తగిలి పాడిగెదె మృతి చెందినట్లు కొత్తపేట పశు వైద్యాధికారి భూక్యా లక్ష్మీ తెలిపారు.పాడి గేదే మృతితో రైతుకు లక్ష ఇరవై వేల రూపాయల నష్టం జరిగినట్టు తెలిపారు.పాడి గేదె మృతితో గేదెలే జీవనాధారంగా బతుకుతున్న రైతు కన్నీటి పర్వతమయ్యాడు.ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సిబ్బంది ప్రకాష్ రెడ్డి,జెవివో ,రామ్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ఎఫెక్ట్

**మహారాష్ట్రలో పనిచేసిన పవన మంత్రం: జనసేన పార్టీ మండల కో కన్వీనర్ మహానంది( నందు)**


**దేవనకొండ నవంబర్ 23సూర్య న్యూస్** మహారాష్ట్రలో ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన జనసేన పార్టీ రాష్ట్ర



అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన ఈ విజయంలో కీలకపాత్ర పోషించారని ప్రధానమంత్రి తనపై పెట్టిన బాధ్యతను శక్తి వంచన లేకుండా పవన్ కళ్యాణ్ నెరవేర్చారని జనసేన పార్టీ దేవనకొండ మండల కో కన్వీనర్ మహానంది( నందు) అన్నారు. దేశంలో ఎన్ డి ఏ కూటమిని ప్రజలు ఆదరిస్తున్నారని ఇది ఒక ఉదాహరణ మాత్రమే అని ఎన్ డి ఏ పక్షంలో జనసేన పార్టీ రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించనుందని తెలిపారు. రాష్ట్రంలో కూడా జనసేన పార్టీని బలోపేతం చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నారని అలాగే ముఖ్యంగా ఆలూరు నియోజకవర్గ లో జనసేన పార్టీని ఒక బలమైన శక్తిగా తయారు చేస్తామని తెలిపారు ఇప్పటికే నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వాలు చాలా నమోదు చేయడం జరిగిందని అన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క జన సైనికులు వీర మహిళల మీద ఉన్నదని అన్నారు.

### కాలువ పూడిక తీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

**దగదర్తి నవంబర్23 సూర్య న్యూస్** దగదర్తి మండలం చెన్నూరు వద్ద కావలి కాలువ పూడికతీత పనులను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి శనివారం ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్



చౌదరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 5 సంవత్సరాల వైసీపీ పాలనలో కావలి కాలువలో తట్ట మట్టి ఎత్తలేదని విమర్శించారు. 900 క్యూసెక్కుల నీటి లభ్యత ఉండవలసిన కావలి కాలువలో 500 క్యూసెక్కులు కూడా ఆయకట్టుకు అందడం లేదన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ 3 కోట్ల 84 లక్షల నిధులతో పూడికతీత పనులు చేపట్టామని తెలిపారు. చిట్ట చివరి ఆయకట్టు వరకు నీరందించడమే మా లక్ష్యమని అన్నారు. రైతులు నిర్భయంగా పంటలు పండించండని, సిఎంఆర్ ద్వారా కొనుగోలు కేంద్రాలతో గిట్టుబాటు ధర కల్పిస్తామని అన్నారు. సంవత్సరం రోజుల్లో డిఎం, డిఆర్ ఛానల్ ద్వారా నీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, టిడిపి, బిజెపి, జనసేన, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెదబాబు) ని ఘనంగా సన్మానించిన మదర్ సర్వీస్ సొసైటీ

**రెడ్డిగూడెం నవంబర్ 23 సూర్య న్యూస్** అంతర్జాతీయ %ఖూా% గుర్తింపు పొందిన మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ నూతన కార్యాలయాన్ని రెడ్డిగూడెం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి ( పెద్దబాబు) శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి (పెదబాబు) మాట్లాడుతూ మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ వృద్ధులు,వితంతువులకు, నిరుపేదలకు ,నిరాశ్రయులకు, పేదవారికి చేస్తున్న సేవా కార్యక్రమాలు అత్యంత అభినందనీయమని కొనియాడారు. మానవత దృక్పధకంతో గ్రామీణ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా మానవసేవే మాధవసేవ లక్ష్యంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న సంస్థ అధ్యక్షులు డాక్టర్ మల్లాది ప్రసాదరావు కి అభినందనలు తెలుపుతూ ప్రశంసించారు. మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి (పెదబాబు) అన్నారు. సంస్థ అధ్యక్షులు ప్రముఖ జర్నలిస్ట్ డాక్టర్ మల్లాది ప్రసాదరావు మాట్లాడుతూ ప్రజా నాయకుడిగా మానవతావాదిగా మానవత హృదయం కలిగిన గొప్ప




మనసున్న నాయకుడు ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి ( పెద్దబాబు ) అని రెడ్డిగూడెం మండలం ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్న ప్రజానాయకుడు, ప్రజా సమస్యల పట్ల వారితో మమేకమవుతున్న తీరు నిరుపేదల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తు కుల,మత, రాజకీయ లకు అతీతంగా ఆయన సొంత ఖర్చులతో ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటు మంచి మానవత్వం కలిగినటువంటి ప్రజా నాయకుడు ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి (పెదబాబు) మా మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ కార్యాలయాన్ని సందర్శించి సంస్థ చేస్తున్న సేవ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్న పెద్ద బాబుకు సంస్థ తరఫున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలు ఉండి, నిరుపేదలైయుండి, ఆర్థిక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికి ఆయన వెన్నుదన్నుగా నిలవడం తో పాటు ఆర్థిక సహాయం చేయడంలో పెద్ద బాబుకి ఎవరు సాటి లేరు అని ఆయన సేవలను డాక్టర్ మల్లాది ప్రసాదరావు కొనియాడారు. అనంతరం మదర్ సర్వీస్ సొసైటీ సేవా సంస్థ వారు ఉయ్యూరు వెంకటేశ్వర రెడ్డి (పెదబాబు) కి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ సిహెచ్. నాగేశ్వరరావు, ఎం.వంశీ, చింతిరాల అశోక్, ఏం.రంజిత్, బిసి నాయకులు నమ్మిక శివ నాగులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా వినోదానికే తప్ప జీవితం నాశనానికి కాదు

**- ఆలూరు ఎస్ ఐ దిలీప్ కుమార్**

**కర్నూలు బ్యూరో నవంబర్ 23 సూర్య న్యూస్:** అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తే పోలీసులకు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని ఆలూరు ఎస్ ఐ దిలీప్ కుమార్




సూచించారు.శనివారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఎస్ ఎఫ్ ఐ, పి డి ఎస్ యూ,ఐద్వా ఆద్వర్యం లో మహిళా భద్రత, అత్యాచారాలపై నిర్వహించిన అవగాహన సదస్సు లో ఎస్ ఐ మాట్లాడుతూ సెల్ ఫోన్ ,సినిమా ప్రభావంతో ఆకర్షణకు గురి కావొదన్నారు.చదువు కునే వయసులో ప్రేమ అనే మాయలో పడి జీవితాలు నాశనం చేసుకోవచ్చన్నారు.ఇందుకు .సినిమాలు కూడా ఓ కారణం అన్నారు..ఎవరైనా అసభ్య కరంగా ప్రవర్తిస్తే మీ తల్లి దండ్రులకు,లేదా ఉపాధ్యాయులకు చెప్పాలన్నారు... బలవంతంగా వివాహాలు చేస్తే కూడా ఫిర్యాదు చేయాలని సూచించారు..కార్యక్రమం లో ఐద్వా జిల్లా కార్యదర్శి అలవేలమ్మ, ఐ సిడి ఎస్ సూపర్ వైజర్ పద్మావతి, ఎస్ ఎఫ్ ఐ,డి వై ఎఫ్ ఐ నాయకులు మైన,గోవర్ధన్ పాల్గొన్నారు.

# రైతు కూలీలసమస్యలను పరిష్కరించాలి

**రైతుకూలీ సంఘం డిమాండ్**

**గోపాలపురం నవంబర్ 23 సూర్య న్యూస్:** రైతు– కూలీల, సమస్యలు పరిష్కరించాలని, సంయుక్త కిసాన్ మోర్చా, అఖిల భారత కార్మిక సంఘాల సమన్వయ సమితి నిర్వహించే




మహాధర్నాను విజయవంతం చేయాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా పిలుపునిచ్చారు. శనివారం ఏజెన్సీ గిరిజన సంఘం , రైతు కూలీ సంఘం (ఆంప్ర) ఆధ్వర్యంలో గోపాలపురం మండలంలోని దొండపూడి, రాజంపాలెం, సాగిపాడు గ్రామాలలో ప్రదర్శన నిర్వహిస్తూ కరపత్రాల ప్రచారం నిర్వహించారు. దొండపూడి వారపుసంత మార్కెట్లో రైతు కూలీ సంఘం %శ్రీ% రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితం రైతాంగానికి ఇచ్చిన హామీలను వేటిని నెరవేర్చలేదని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను తొలగించి కార్పొరేట్ శక్తులకు, సామ్రాజ్యవాదులకు మేలు చేకూర్చే నాలుగు లేబర్ కోడ్లు, తీసుకొచ్చారని అన్నారు. వ్యవసాయ రంగంలో సామ్రాజ్యవాదుల దోపిడీ తీవ్రంగా పెరుగుతోందని , వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయి, రైతాంగ%శీ% ఆత్మహత్యలు రోజురోజుకు పెరిగి పోతున్నాయని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యవసాయ అనుబంధ పరిశ్రమల మూసివేత, వ్యతిరేకంగా కూడా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు, జిల్లా నాయకులు సవలం రాంబాబు రైతు కూలీ సంఘం నాయకులు ముప్పిడి రాజారత్నం ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు నమోదు సవరణల కేంద్రం

**ఆలూరు నవంబర్ 23 సూర్య న్యూస్:** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆలూరు మండలం లో శని,ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.శనివారం ఆలూరు పట్టణం లో మెయిల్ మెయిన్ స్కూల్ లో జరుగుతున్న ఓటరు నమోదు,సవరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



### బూదిలిలో ఘనంగా సత్య సాయి బాబా

# జయంతి వేడుకలు

**గోరంట్ల నవంబర్ 23 సూర్య న్యూస్** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలను గోరంట్ల మండలంలోని బూదిలి గ్రామంలో కమసల మీనాక్షి వేణుగోపాల చారి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సత్య సాయి బాబా చిత్రపటానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి భజన కార్యక్రమం నిర్వహించారు, అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలోసర్పంచ్ అంజినేయులు,రవి తదితరులు పాల్గొన్నారు.



### ముఖ్యమంత్రి సహాయానిది

# చెక్కులు పంపిణీ

**కొవ్వూరు నవంబర్ 23 సూర్య న్యూస్ :** కొవ్వూరు నియోజకవర్గంలోని కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండలాల్లో ముఖ్యమంత్రి సహాయానిది నుండి 19 చెక్కులకు గాను రూ. 11,26,315/– లు మంజూరు అయినవి వాటిలో ఈరోజు కొవ్వూరు టౌన్ లో మట్టం వీరబాబుకు రూ. 45,000/– మరియు మైలపల్లి రత్నంకు రూ. 80,000/– లు






చెక్కులను అందజేసిన కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ,ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ భవనా రత్నకుమారి , సూరపనేని చిన్ని , పొట్రు శ్రీను , జయరాజు మరియు వార్డ్ కౌన్సిలర్స్, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# కోనాపురం ఆంజనేయస్వామి గుడిలో అన్నదానం

### 600 సంవత్సరాల చరిత్ర ఉన్న శ్రీ ఆంజనేయ దేవస్థానం...వ్యాసరాయుల కాలంలో నిర్మించిన దేవాలయం

### సప్తగిరికాలనీ,షిర్డినగర్,అడదాకులపల్లి వాసుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు


**సోమందేపల్లి నవంబర్ 23 సూర్య న్యూస్** సోమందేపల్లి పెనుకొండ మండలల మధ్య వెలసిన ఆంజనేయస్వామి



దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి,2021 కరోనా సమయంలో షిర్డినగర్,సప్తగిరికాలనీ వాసులు అడవి లో ఉన్న ఈ దేవాలయం ను సందర్శించి,శిథిలావస్థలో ఉన్న ఆంజనేయస్వామి గుడిని చూసి,దాని అభివృద్ధి కోసం అప్పటి నుండి చందాలు వేసుకుని,ప్రతి సంవత్సరం కార్తికమాస నాలగవ శనివారం ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలూ



నిర్వహించి,జ్యోతి మోసి,అన్నదానం చేస్తామని,గత నాలుగు సంవత్సరాల నుండి ఈ గుడి అభివృద్ధి చేస్తు,ఈ అన్నదానం ను మేం అందరు చందాలు వేసుకుని నిర్వహిస్తున్నామని,దాతలు సహకరించి ఈ గుడి అభివృద్ధికి సహకరించాలని,దాదాపు 300 సంవత్సరాల చరిత్ర ఉన్న ఈ గుడికి పూర్వ వైభవం తీసుకువచ్చి,గుడి అభివృద్ధి చేస్తామని,మన పూర్వికూలు



నిర్మింపజేసిన ఈ గుడిని కాపాడుకుంటాం అన్నారు ఆలయ అభివృద్ధి సభ్యులు,ఆంజనేయస్వామి విగ్రహనికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మహిళళతో జ్యోతిని గుడి చుట్టు మోసి,అనంతరం అన్నదాన కార్యక్రమం నార్వహించారు.

సూర్య
ఆదివారం 24 నవంబర్, 2024

# అసురక్షితమైన లైంగికంతో ఎయిడ్స్ వస్తుందని మీకు తెలుసా...?

**ఎయిడ్స్ లేని సమాజాన్ని స్థాపిద్దాం.. కోర్ సంస్థ ప్రతినిధి తులసి**

**ఎయిడ్స్ వ్యాధి పై విస్తృత అవగాహన కల్పిస్తున్న కోర్ సంస్థ**


**చిన్నగొట్టిగల్లు నవంబర్ 23 సూర్యన్యూస్ :** అసురక్షితమైన లైంగిక విధానాలతో ఎయిడ్స్ వ్యాధి వస్తుందని కోర్ సంస్థ ప్రతినిధి తులసి అన్నారు. శుక్రవారం ఎర్రవారిపాలెంలోని



సాయిబుల పల్లి లో ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కల్పించడానికి మీకు తెలుసా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వ్యక్తుల రక్తాన్ని ఇతరులకు మార్పిడి చేసినా,ఈ వ్యాధి వచ్చిన వారికి వాడిన సిరంజ్ లను ఇంకొకరికి వాడినా ఎయిడ్స్ వ్యాధి తప్పకుండా సంక్రమిస్తుందని అన్నారు. ఈ ఎయిడ్స్ వ్యాధి వచ్చినవారు క్రమ రహిత జ్వరంతోను, విరేచనాలతోనూ, బరువు తగ్గడం వంటి లక్షణాలను కలిగి ఉంటారని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారితో కలిసి భోజనం చేసినా,వారు వాడిన దుస్తులను ఇంకొక్కరు వాడినా, వారితో కలిసి చేతులు కలిపినా ఎయిడ్స్ వ్యాధి వస్తుందని అనుకోవడం వట్టి అపోహ మాత్రమేనని అన్నారు.కోర్ సంస్థ ప్రతినిధి హసీనా మాట్లాడుతూ కండోమ్ ప్రాముఖ్యతను వివరిస్తూ, లైంగికంగా కలవడం తప్పని పరిస్థితి అయితే కండోమ్లను తప్పకుండా వాడాలని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన లేకపోవడంతో ఈ వ్యాధి బారిన పడ్డ ఎంతోమంది యువత అర్థాంతరంగా తమ జీవితాలను భుగ్గిపాలు చేసుకుంటున్నారని ఆమె తన ఆందోళనను వ్యక్తం చేశారు.విజయలక్ష్మి మాట్లాడుతూ బాల్య దశ నుంచే వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ చైతన్య వంతులై ఎయిడ్స్ రహిత సమాజాన్ని స్థాపిద్దామని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు.

## సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**గోరంట్ల నవంబర్ 23 సూర్య న్యూస్** శ్రీసత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని స్థానిక సత్య సాయి భజన మండలి ఆధ్వర్యంలో పట్టణంలోని చౌడేశ్వరి



కాలనీలో శనివారం వృదులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేశారు. అదే విధంగా కాలనీల్లో తిరుగుతూ వృదులు ఉన్న ఇళ్ల వద్దకే వెళ్లి దుప్పట్లు అందించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దేవాంగం జగదీశ్వర్ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాల అనంతరం ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరశింహులు, మల్లికార్జున, వెంకటరాముడు, చలపతి వీరనారాయణ, శ్రీనివాసులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ విజయంపై హర్షం



**గోరంట్ల నవంబర్ 23 సూర్య న్యూస్** కేరళ రాష్ట్రంలోని వయనాడ్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి 3.85లక్షల ఓట్ల అత్యధిక మెజార్టీతో ప్రియాంక గాంధి గెలుపొందడంపై పెనుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నరశింహులు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పార్లమెంటు అభ్యర్థిగా మొదటిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో దిగిన ప్రియాంక గాంధి అఖండ మెజార్టీతో గెలుపొందడంతో కాంగ్రెస్ వర్గాల్లో ఉత్సాహం నింపిందని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఇందిరా గాంధిలాగా ప్రియాంక గాంధి సైతం దేశానికి దిశా నిర్దేశం చూపే నాయకురాలిగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా ఝూర?ండ్లో కాంగ్రెస్ కూటమి ఘన విజయం సాధించడంపై శుభాకాంక్షలు తెలిపారు.

## ఈనెల 25 వ తేదీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక


**పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం**

**కర్నూలు నవంబర్ 23 సూర్య న్యూస్** ఈనెల 25 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గుడుంబాయి తాండ నందు అవగాహన సదస్సు

**కర్నూలు నవంబర్ 24సూర్య న్యూస్**

మహిళలకు న్యాయ సహాయ సేవలందించడమే న్యాయ సేవధికార సంస్థ ఉద్దేశమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. ఓర్వకల్



మండలం గుడుంబాయి తాండ నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సులో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలుగురించి వివరించారు.గ్రామస్తులకు అవసరమైన న్యాయ సహాయాన్ని ఉచితంగా అందిస్తా మని తెలిపారు . మహిళా చట్టాలు, లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు మీరంతా అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. సునీల్ కుమార్, గుడుంబాయి తాండ గిరిజనులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల,బాలుర ప్రభుత్వ బిసి హాస్టల్ మంజూరుకు మంత్రి,ఎంపీ లు హామీ

**తుగ్గలి రైల్వే స్టేషన్ లో పలు రైళ్లు ఆపాలని ఎంపీకి వినతి ..టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటపతి**

**తుగ్గలి నవంబర్ 23 సూర్య న్యూస్** రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన గిరిజన మండలమైన తుగ్గలి మండలం లో ప్రభుత్వ బాలికల, బాలుర బీసీ హాస్టల్ మంజూరుకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత,ఎంపీ బస్తిపాటి నాగరాజు లు హామీ ఇచ్చినట్లు టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటపతి తెలిపారు. శనివారం కర్నూలుకు వచ్చిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, ఎంపీ బస్తిపాటి నాగరాజు ల ను వెంకటపతి కలిసి మండలంలో ఉన్న పలు సమస్యలను తెలిపారు. రామలింగాపల్లి కేంద్రంగా ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహాన్ని ,జొన్నగిరిలో బీసీ బాలికల హాస్టల్ న్



మంజూరు చేయాలని మంత్రి ఎంపీ కి తెలిపామన్నారు. అలాగే కోవిడ్ కన్న ముందు గుంటకల్ నుండి తిరిగే రైళ్లు అన్ని పునః ప్రారంభించాలని, అమరావతి ఎక్స్ప్రెస్ రైలు తుగ్గలి లో ఆపాలని మంత్రి ఎస్.సవిత, ఎంపీ బస్తిపాటి నాగరాజు ల దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అందుకు స్పందించిన మంత్రి ,ఎంపీ లు మేమిచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఇప్పటికే తమ మండలంలో ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ సహకారంతో రూ 3 కోట్లతో సిమెంట్ రోడ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

## 300 మంది అయ్యప్ప స్వాములకు అన్నదానం

**యాడికి నవంబర్ 23 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో గల అయ్యప్ప స్వామి గుడిలో అయ్యప్ప స్వామి మాలదారులకు, భవాని మాలదారులకు,




ఆంజనేయస్వామి మాలదారులకు, శివమాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. ఆర్యవైశ్య వీధిలో నివసిస్తున్న జిఎస్టి రవితేజ,వైష్ణవి దంపతుల వివాహ ప్రథమ సంవత్సరం సందర్భంగా దాదాపుగా 300 మంది అయ్యప్ప, భవాని, ఆంజనేయస్వామి, శివమాల ధరించిన స్వాములు ప్రత్యేక అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పెళ్లిరోజున స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిఎస్టి రవితేజ కుటుంబ సభ్యులు తెలియజేశారు. అన్నదానం అనంతరం అనంతరం స్వాములు అన్నదాత సుఖీభవ అంటూ రవితేజను వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించడం జరిగింది.

## విద్యుద్ఘాతానికి ఏనుగు మృతి

**రైతుల పంట పొలాలను ధ్వంసం చేసిన ఏనుగుల మంద**

**చిన్నగొట్టిగల్లు నవంబర్ 23 సూర్యన్యూస్** విద్యుత్ షాక్ కు గురైన ఏనుగు అక్కడికి అక్కడే మృతి చెందిన సంఘటన చిన్నగొట్టిగల్లు మండలంలోని భాకరాపేట గ్రామం,



దేవపట్లవారిపల్లి శివార్లలో చోటు చేసుకుంది. గురువారం రాత్రి ఏనుగుల మంద నెలట్లవారిపల్లి పంచాయతీలో ఉన్న రైతుల వరి పంట పొలాలను ధ్వంసం చేశాయి. అదే మార్గంలోని అరికెలవాండ్లపల్లి మీదుగా వెళ్తున్న ఏనుగుల మంద దేవపట్లవారి పల్లి రైతుల పొలాలలోని టమోటా పంటలను విపరీతంగా నాశనం చేసి దురదృష్టవశాత్తున కరెంట్ తీగలు తగలడం చేత ప్రమాదానికి గురైన ఏనుగు అక్కడికక్కడే మృతి చెందింది. ఫారెస్ట్, కరెంటు, వెటర్నరీ, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పోలీస్ అధికారులు తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని ఏనుగు మృతి చెందిన సంఘటనలపై ఆరా తీశారు. అనంతరం పంచినామా నిర్వహించి భూమిలో పాతిపెట్టారు.వ్యవసాయ పొలాలలో పంటలు వేసి ఏనుగుల దాడిలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బాధిత రైతులు ప్రభుత్వాన్ని కోరారు.

## జీవోలకు వ్యతిరేకంగా అనుమతులు..!

**టీడిఆర్ ముసుగుర్రం అనధికారిక నిర్మాణాలు..?**

**విశాఖపట్నం/గోపాలపట్నం నవంబర్23సూర్య న్యూస్** జీవీఎంసీ,జోన్8,93వార్డు, ప్రహల్లాదపురం సింహాచలం సచివాలయం సంఖ్య 526, జీవీఎంసీ,జోన్8 టౌన్ ప్లానింగ్



విభాగంలో ఉద్యోగులు తీరు ఆశ్చర్యానికి గురిచేస్తుంది బిల్డర్లకు నాయకులకు అనుగుణంగా విధులను నిర్వహిస్తున్నారు తప్ప జీవోలకు అనుగుణంగా వేరు వ్యవహరించడం లేదని స్థానికులు అధికారులపై మండిపడుతున్నారు బిల్డర్ ఏం చెప్తే దానికి తోలాడిస్తూ వారి ఇచ్చే ప్యాకేజీలు తీసుకుంటూ టౌన్ ప్లానింగ్ వ్యవస్థ పరువును గంగలో కలిపేస్తున్నారు అధికారులు సింహాచలం ప్రహల్లాదపురం ప్రధాన రహదారి ఆనుకొని జరుగుతున్న నిర్మాణంలో ట్రైనింగ్ వ్యవస్థ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరిగింది ఎస్ ప్లస్ జి ప్లస్ ఫోర్ వాణిజ్య భవనం బీఏ నెంబర్: 1086/0465/బి/జడ్8/పిఏఎం/2024 సెట్బ్యాక్ లేకుండా నిర్మాణం జరిపారు గిఫ్ట్ డిడ్ చేయకుండా రెండు ప్రక్కల రోల్డ్ వైండింగ్ వదలకుండా ముందుకి కమర్షియల్ స్టేర్ కేసును నిర్మిస్తూ పూర్తిగా చట్ట వ్యతిరేకంగా నిర్మాణం జరిగిన భవనం యొక్క యజమానికి తూతూ మంత్రంగా నోటీసులు జారీ చేయబడ్డాయి ఏపీఎంసీ చట్టం,1955 సెక్షన్ 452(1) అండ్ 461(1) కింద సీవో, ఏపీఎంసీ చట్టం,1955 సెక్షన్ 452(2) అండ్ 461(2) కింద సిఓ, మరియు 119 లైన్ డిపార్ట్మెంట్లు నోటీసులు జారీ చేసి టౌన్ ప్లానింగ్ అధికారులు చేతులు దులిపేసుకున్నారు గాని ఇచ్చిన నోటీసులకు సదరు యజమాని ఇంతవరకు జవాబు ఇవ్వలేదు నిర్మాణాన్ని ఆపలేదు టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రోత్సాహంతోనే నిర్మాణం జరిగింది నిజానికి ఇక్కడ కమర్షియల్ టిడిఆర్ ఇచ్చే అవకాశం లేదు పైగా ఫైర్ సేఫ్టీ నుండి ఎటువంటి అనుమతులు లేవు అని స్థానికులు అభిప్రాయపడుతున్నారు జీవీఎంసీ కమిషనర్ టీడిఆర్ ముసుగులో జరిగిన అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకుని అనుమతులు లేని వాణిద్య సముదాయాలు ముసుగులో జరుగుతున్న ఫంక్షన్ హాల్కు తగు అనుమతులు ఉండాలన్న సంగతి మరచిన బిల్డర్ పై చర్యలు తీసుకొని నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్థానికుల జీవీఎంసీ కమిషనర్ను ఫైర్ అండ్ సేఫ్టీ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## వైభవంగా లక్ష రుద్రాక్ష లక్ష పత్రి పూజ




**ఆత్రేయపురం /రావులపాలెం నవంబర్ 23 సూర్య న్యూస్** వైభవంగా అర్చక స్వాములు లక్ష రుద్రాక్ష లక్ష పత్రి పూజ ఘనంగా జరిపించారు.కార్తీక మాసం సందర్భంగా రావులపాలెం శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి వారికి ఆలయ అర్చక స్వామి చంద్రమౌళీ బంగారు బాబు శర్మ ఆధ్వర్యంలో లక్ష రుద్రాక్ష అలాగే లక్ష పత్రి పూజను శనివారం సీఆర్సి రూపశిల్పి, విక్టరీ సంస్థల అధినేత డా.గొలుగూరి వెంకట రెడ్డి, వేగ్నేష్ణ రామరాజు,సత్తి తులసి వెంకట రెడ్డి, మల్లిడి రమేష్ రెడ్డి, కలిదిండి మణికంఠ వర్మ, నల్లిమిల్లి సుధాకర్ రెడ్డి, కర్రి నాగసత్యనారాయణ రెడ్డి,మల్లిడి రంగారెడ్డి దంపతులు కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు,అన్న ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు.

# పేదల ఆప్తుడు ముఖ్యమంత్రి చంద్రబాబు

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం నవంబర్23 సూర్య న్యూస్:** పేదలకు ఆప్తుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. వైద్యం ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న పలువురికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో చెక్కులను అందజేశారు.వీరిలో నియోజకవర్గంలోని గ్రామాలవారీ వారి వివరాలు, వెల్లడిస్తూ 1.మోటిపల్లి నాగేశ్వరరావు – బడుగువానిలంక గ్రామం 71100 . 2.వక్కపట్ల పద్మావతి – పినపాళ్ళ గ్రామం 1194600 .3.చిటికెన తేజ వరప్రసాద్ – జొన్నాడ గ్రామం 70000 .4.ఆకుల జయబాబు – ఆలమూరు గ్రామం 38129 .5.యాతం లక్ష్మి – ఆత్రేయపురం గ్రామం 43600 రూ.6.శీలం రామకృష్ణ – కొత్తపేట గ్రామం 115100 ,7.బండారు రేవంత్ రాజా వినయ్ కుమార్ – వాడపాలెం 28280, 8.ముత్యాల వెంకట



సత్య స్వామి – కొత్తపేట గ్రామం 216000.9.తౌరటి వెంకట లక్ష్మి – ఏనుగుమహల్ 80044 .10.కొప్పిశెట్టి లక్ష్మణరావు – కండ్రిగ గ్రామం 105343 .11.వాసంశెట్టి వెంకట లక్ష్మి – అవిడి గ్రామం 32500 .12.పడాల సత్యనారాయణ రెడ్డీ – గోపాలపురం గ్రామం 60000 .13.తమనంపూడి సుబ్బారెడ్డి – గోపాలపురం గ్రామం 180600 . చెక్కులను పంపిణీ చేశారు.మొత్తం 22 లక్షల 35 వేల 296 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంతి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు.పేదలను ఆదుకోవడంలో గాని,అండగా ఉండటంలో గానీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుంటారని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,ధరణాల రామకృష్ణ,చింతం కృష్ణమూర్తి,ముత్యాల బాబ్జీ,బండారు బులితాత,యల్లమెల్లి జగన్మోహన్, బూసి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# పాత బకాయిలు విడుదల

**మహానంది నవంబర్ 23సూర్య న్యూస్** మహానంది దేవస్థానం లో పనిచేస్తున్న ఏజెన్సీ ఉద్యోగులకు సంబంధించి పాత బకాయిలు విడుదల చేసినట్లు ఆలయ ఈవో నల్లకాలు శ్రీనివాస్ రెడ్డి శనివారం పేర్కొన్నారు. 75 శాతం బకాయిలు విడుదల చేసినట్లు తెలిపారు. రెండు రోజుల్లో ఏజెన్సీ సిబ్బంది ఖాతాలలో జమ అవుతాయన్నారు. గడచిన 2 నెలల నుంచి ఏజెన్సీ సిబ్బందికి జీతాలు చెల్లించలేదు.

## నన్నయలో ఘనంగా ఇషా గ్రామోత్సవ క్రీడలు ప్రారంభం

### యూనివర్సిటీ ప్రాగణంలో నిర్వహించి క్రీడా ప్రారంభోత్సవ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా వీసీ హాజరు

**తూర్పుగోదావరి/ రాజానగరం నవంబర్ 23 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో 16వ ఇషా గ్రామోత్సవం భారతదేశ క్రీడా స్ఫూర్తి రూరల్



ప్రీమియం లీగ్ 2024 సౌత్ ఇండియా లెవెల్ మ్యాచ్ లు పోటీలను వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు ప్రారంభించారు. శనివారం యూనివర్సిటీ ప్రాగణంలో నిర్వహించి క్రీడా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ హాజరై క్రీడాకారులనుద్దేశించి ప్రసంగించారు. గ్రామాలు గ్లోబల్ విలేజ్ లు గా మారుతున్న నేటి కాలంలో మన సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని ఈ నేపథ్యంలో ఇషా ఫౌండేషన్ నిర్వహిస్తున్న గ్రామోత్సవ క్రీడా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. గ్రామాల్లో క్రీడాకారులను వెలుగులోనికి తెచ్చేందుకు ఇది చక్కని అవకాశం అన్నారు. రూరల్ ప్రీమియం లీగ్ 2024 లో భాగంగా ప్రస్తుతం నన్నయ యూనివర్సిటీలో క్లస్టర్ లెవిల్ వాలీబాల్, త్రో బాల్ గేమ్స్ జరుగుతున్నాయని, దీనిలో తూర్పుగోదావరి జిల్లాలోని వివిధ గ్రామాల నుండి క్రీడాకారులు హాజరయ్యారని చెప్పారు. 2004లో సద్గురు ప్రారంభించిన ఇషా గ్రామోత్సవాలు నేడు ఆంధ్రప్రదేశ్ తో పాటు వివిధ రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నారని తెలిపారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో తమ ప్రతిభను కనబరచాలని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వాలీబాల్ సర్వీస్ చేసి క్రీడా పోటీలు ప్రారంభించారు. మెన్ వాలీబాల్ కు 29 టీమ్స్ రిజిస్ట్రేషన్స్, ఉమెన్ త్రో బాల్ కు 15 రిజిస్టేషన్స్ జరిగాయని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.డి.ఓ. డి.ఎం.ఎం.శేషగిరి మరియు ఇషా ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కొండపల్లి మున్సిపాలిటీ చరిత్రలో

# నవంబర్ 23 ప్రత్యేకమైన రోజు


**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 23 సూర్యన్యూస్** మొట్టమొదటిసారి మున్సిపాలిటీగా ఏర్పడి ఎన్నికలు జరిగి ఇరు పార్టీలకు సమాన సీట్లు రావడంతో చైర్మన్ ఎన్నిక రసవత్తంగా




మారిన రోజు ఇది.సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం ఇదే రోజు మున్సిపాలిటీలో చైర్మన్ ఎన్నిక జరిగింది.టీడీపీ,వైసీపీ లు తమ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ అభ్యర్థులను ఎన్నుకున్నారు. చైర్మన్ ఎన్నికను సీల్డ్ కవర్లు కోర్టుకు సమర్పించారు.టిడిపి చైర్మన్ అభ్యర్థిగా ముందుగా ప్రకటించిన ప్రకారం చెన్నుబోయిన చిట్టిబాబు పేరు ప్రకటించగా,వైఎస్ఆర్సిపి చైర్మన్ అభ్యర్థిగా మాత్రం అనూహ్యంగా గుంజ శ్రీనివాస్ రావును ప్రకటించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఆవరణ లో పెద్ద రుణ రంగమే జరిగింది.టిడిపి వైసిపి పార్టీలు తమ సత్తాను చూపించే ప్రయత్నం చేశాయి.ఆ ఘట్టానికి నేటికీ మూడు సంవత్సరాలు.ఇప్పటికీ చైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడలేదు.మున్సిపాలిటీ అభివృద్ధి కాలేదు.కొండపల్లి చరిత్రలో మాత్రం నవంబర్ 23 ప్రత్యేకంగా నిలవడం ఖాయం.చైర్మన్ ఎన్నికల కోసం మున్సిపాలిటీ ప్రజలు ఇంకెంత కాలం వేచి చూడాలో మరి..!

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 23 సూర్యన్యూస్** నందిగామ నియోజకవర్గంలోని బాధితులకు ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం కాకానీ నగర్



కార్యాలయంలో సీఎం సహయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆపరేషన్ మరియు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం మంజూరు చేసిన రూ:58,29,169/-ల చెక్కులను 46 మందికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ, ప్రభుత్వం ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదప్రజల సహాయార్థం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సహృదయంతో బాధితుల కోసం సహాయ నిధులు విడుదల చేయటం ఆనందదాయకమన్నారు. కూటమి ప్రభుత్వం అందించిన ఈ సహాయనిధి ద్వారా సుమారు 46 మంది జీవితాలు నిలబడుతున్నాయన్నారు. కార్యక్రమంలో చందర్లపాడు, నందిగామ, కంచికచర్ల, వీరులపాడు మండలాలతో పాటు నందిగామ పట్టణ పార్టీకి చెందిన నేతలు పాల్గొన్నారు.

## ప్రత్తిపాటి పై అభిమానాన్ని చాటుకున్న

# డైక్ మెన్ కాలని వాసులు

### గంటల వ్యవధిలో 100కు పైగా టీడీపి సభ్యత్వ నమోదు

### తెలుగు మహిళా నాయకురాలు వంజ సువార్త ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమం

**చిలకలూరిపేట నవంబర్ 23సూర్య న్యూస్** స్థానిక 11వ వార్డు వేలూరు రోడ్డులోని డైక్ మెన్ కాలని లోతెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం టీడీపి మహిళా



నాయకురాలు వంజా సువార్త ఆధ్వర్యంలో జరిగింది , ఈ సందర్భంగా సువార్త మాట్లాడుతూ మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పిలుపు మేరకు కాలని వాసులు గంటల వ్యవధి లో 100కు పైగా సభ్యత్వాలు తీసుకోవడం జరిగిందని ,డైక్ మెన్ నగర్ వాసులకు తొలి నాటి నుండి ఏ అభివృద్ధి పనులైన తెలుగుదేశం పార్టీ అధికారం లో ఉన్న సమయం లోనే జరిగాయని డైక్ మెన్ కాలని పై మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేకంగా దృష్టి సారిస్తారని కాలని వాసులు ప్రత్తిపాటి పై తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## నయీ చేతన ద్వారా జెండర్ వివక్ష, హింసకు....

# వ్యతిరేకంగా జాతీయ ప్రచారం

### నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు కార్యాచరణ...జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య

**కర్నూలు నవంబర్ 23 సూర్య న్యూస్** నయీ చేతన ద్వారా జెండర్ వివక్ష , హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారాన్ని నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య అధికారులను ఆదేశించారు.శనివారం సాయంకాలం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జ జాయింట్ కలెక్టర్ నయీ చేతన ద్వారా జెండర్ వివక్ష, వ్యతిరేకంగా కార్యాచరణకు సంబంధించి జిల్లా స్థాయి కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...లింగ వివక్ష కు అవకాశం లేకుండా ఉండాలని పిఎన్డిటి యాక్ట్ ను అమలు చేయడం జరుగుతోందన్నారు. అమ్మాయిలు 18 సంవత్సరాలు వయసు వచ్చేవరకు వివాహం చేయరాదన్నారు..బాలికలు స్వతహాగా సంపాదించే వరకు , కుటుంబ పోషణ చేసే స్థాయి చేరేవరకు వివాహం జరపటం మంచిది కాదని తెలిపారు. ఇలా ఉన్నపుడు మహిళలపై హింస కూడా తగ్గే అవకాశం ఉందన్నారు..బాల్యవివాహాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆ విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. గ్రామ, మండల స్థాయిలో కోర్ కమిటీలను ఏర్పాటు చేసి ఈ అంశాలపై ప్రజలను చైతన్యవంతులను చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సమాఖ్య, అన్ని మండల సమాఖ్యలు, అన్ని గ్రామ సంఘాలు, అందరు స్వయం సహాయక సంఘాల సభ్యుల తో ప్రచారం నిర్వహించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో



జెండర్ వివక్ష, హింసకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ నెల 25 వ తేదీ నుండి డిసెంబర్ 23 వ తేదీ వరకు జెండర్ ఆధారిత హింస, ఆడపిల్లలకు విద్య,బాల్యవివాహాలు అరికట్టడం,గృహ హింస నిరోధక చట్టం పై కార్యక్రమాలు నిర్వహించాలని జేసీ ఆదేశించారు.ఈ సందర్భంగా జెండర్ వివక్ష, హింస కు వ్యతిరేకంగా మహిళా అధికారులు, పురుష అధికారుల చేత విడివిడిగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సమావేశానికి ఇంచార్జ్ డిఆర్డిఏ పిడి శివ లీల , జాయింట్



డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ రంగ లక్ష్మీదేవి ,డిపిఆర్ఓ జయమ్మ , డీఈవో శ్యాముల్ పాల్ , ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి , జడ్పీ సీఈవో నాసర రెడ్డి, పిడి డ్వామా వెంకట రమణయ్య, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి శ్రీనివాసచారి, డిపిఓ భాస్కర్, నాగ పసాద్ బాబు డిఎం అండ్ హెచ్ ఓ, ఐసిడిఎస్ సూపరిండెంట్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## దోర్వి లక్ష్మీనరసింహస్వామి ఆలయ

# అభివృద్ధికి విరాళం

**రుద్రవరం నవంబర్ 23సూర్య న్యూస్** రుద్రవరం సమీపంలో నసమల అటవీ ప్రాంతాన ఉన్నదోర్వి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధికి దాతలు విరాళము అందజేశారు. శనివారం తమ వంతు సేవగా స్వామివారికి రుద్రవరం గ్రామానికి చెందిన



నారాయణ నంద, శ్రీహరి నారాయణ నంద, పార్థసారథి ప్రొద్దుటూరు వారి తండ్రిగారైన నారాయణ పుల్లయ్య జ్ఞాపకార్థం దేవస్థాన అభివృద్ధి కోసం రూ 25116 రు నిర్వాహకులకు అందజే శారు. ఈ కార్యక్రమంలో నల్లగట్ల వెంకటేశ్వర్లు శెట్టి, గాంధీ బండల శీను మాట్లాడుతూ ఎన్నోవందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయము శిథిలావస్థకు చేరడంతో దాతల సహకారంతో తిరిగి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు దాతలు ముందుకు రావాలన్నారు ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళాకారులకు అండగా శ్రీ కళా వేదిక

### పేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్23 సూర్యన్యూస్** వివిధ కళలను ప్రదర్శించే కళాకారులకు ఒక వేదికగా శ్రీకళా వేదిక నిలిచేందుకు ముందుకు రావడం హర్షనీయమని జగ్గయ్యపేట



శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. శ్రీ కళావేదిక చైర్మన్ తట్టా రంగ రామానుజం, కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు కొండూరు వెంకట నాగేశ్వరరావు, పలువురు కవులు రచయితలు కళాకారులు, గాయకులు, నాటక రంగ కళాకారులు, సాంప్రదాయ నృత్యాల ప్రముఖులు శనివారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ను కలసి జగ్గయ్యపేట పట్టణంలో శ్రీ కళావేదిక ఏర్పాటు ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేశారు.డిసెంబర్ 8వ తారీఖున పట్టణంలోని ఉక్కు కళావేదికలో శ్రీ కళావేదిక మొదటి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఎమ్మెల్యే తాతయ్యని ఆహ్వానించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ ఎంతో మంది ప్రముఖ కళాకారులు జగ్గయ్యపేట ప్రాంతంలో ఉన్నారని వారందరికీ వేదికగా అండగా ఉండేందుకు శ్రీకళా వేదిక కమిటీ ఏర్పాటు అవడం శుభపరిణామం అన్నారు. కళాకారులు తమ కళలను ప్రదర్శించడానికి అనువుగా ఉండేందుకు,ప్రత్యేకంగా వారికి ప్రోత్సాహం అందిస్తున్న శ్రీ కళావేదిక కమిటీ సభ్యులకు సహాయ సహకారాలు అందించడానికి ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వద్దేపల్లి శ్రీనివాసరావు, పరసా శ్రీనివాసరావు,మీసాల బాబ్జి,సరికొండ నరసింహారాజు, కాండూరి తిరువెంగళ ఆచార్యులు, రంగస్థలం నటుడు రమణ, ఆకుల స్వాతి కుమార్, చిన్నం సీతారామకృష్ణ ప్రసాద్, అల్లి రవిచంద్, కళాకారులు,కళాభిమానులు పాల్గొన్నారు.

# పేదలకు అందుబాటులోకి ఇసుక

### కొత్తపేట అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తా

### ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్ : ఎమ్మెల్యే సత్యానందరావు

**ఆత్రేయపురం నవంబర్23 సూర్య న్యూస్:** పేదలకు అందుబాటులో ఇసుకను తీసుకువస్తున్నామని అదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కల్యాణ




మండపంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లో విద్యకు,వైద్యానికి పెద్ద పీట వేశారని,ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ (నిషేధ)చట్టం 2024 తీకురావడం ద్వారా భూముల రక్షణకు పటిష్టత ఏర్పడుతుందని తెలిపారు.శాసన సభలో ఆర్థిక కమిటీలు వేసుకోవడం జరిగిందని,కర్నూలులో హైకోర్టు బెంచ్ తీర్మానం చేశామని చెప్పారు.అందమైన ఆంధ్రపదేశ్ లక్ష్యంగా టూరిజం పాలసీని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందని 2024 - 29 టూరిజం పాలసీ ప్రవేశపెట్టిందన్నారు.కేరళ తరహాలో కోనసీమలో టూరిజం అభివృద్ధి చేస్తామని,పీ పీ పీ మోడల్లో 25 వేల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యమని,పర్యాటకం ద్వారా 20% ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు.పర్యాటక రంగానికి ఇండస్ట్రీ హోదా కల్పించారని,ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా టూరిజం రంగం అభివృద్ధి చెందుతుందని కోనసీమను ఎకో,టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందని అన్నారు. కోనసీమకు సాగునీరు, తాగునీరు అందించే లొల్ల లాకులు ఆధునీకరణ చేపట్టాలని రూ. 77 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి నివేదించడం జరిగింది ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేట నియోజకవర్గాన్ని టూరిజం అభివృద్ధిలో భాగం చేయాలని కోరడం జరిగిందన్నారు. అందులో భాగంగా పిచ్చుకలంకతో పాటు వాడపల్లి, ర్యాలీ తదితర పుణ్యక్షేత్రాలు అభివృద్ధితో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో కోరమన్నారు.గోదావరి వరదల నుండి రక్షణ కోసం లంక గ్రామాల్లో గ్రోయన్స్ నిర్మించాలని అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళమన్నారు. నియోజకవర్గంలో రహదారులు, డ్రైన్లు అభివృద్ధి కోసం వివిధ ప్రణాళికలను ప్రభుత్వానికి అందించి ఆ దిశగా నిధులను కేటాయించేలా ఒత్తిడి చేయడం జరుగుతుంది.వైద్య ఖర్చులు ముఖ్యంగా శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి సీఎంఆర్ (ముఖ్యమంత్రి సహాయనిధి) ద్వారా సాయం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంతంశెట్టి శ్రీనివాస్,ధరణాల రామకృష్ణ,ముత్యాల బాబ్జి, చింతం కృష్ణ మూర్తి, యల్లమెల్లి జగన్మోహన్, బూసి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ, వక్కపట్ల లక్ష్మణరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు చట్టలపై అవగాహన పెంచుకోవాలి

### న్యాయ సహాయ సేవలందించడమే :జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యం

**కర్నూలు నవంబర్ 23సూర్య న్యూస్** మహిళకు న్యాయ సహాయ సేవలందించడమే న్యాయ సేవధికర సంస్థ ఉద్దేశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి/ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. ఓర్వకల్ మండలం స్థానిక పొదుపు భవన్ కార్యలయంలో శనివారము జాతీయ మహిళల కమిషన్, న్యాయ సేవధికార సంస్థ మహిళలకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలందరు చట్టాలపై అవగాహన కలిగివుండాలని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం అనేక చట్టాలను అమలు చేస్తున్నాయన్నారు. ఎవ్వరితోనైనా బాదింపబడుతున్న మహిళలు తమను సంప్రదిస్తే జాతీయ ఉచిత న్యాయ సేవ సంస్థ ద్వార న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. నేరం అనేది తెలిసిచేసిన, తెలియక చేసిన






చట్టం నుండి తప్పించుకొనేందుకు వీల్లేదన్నారు. అనంతరం న్యాయవాదులు/రిసోర్స్ పర్సన్లు మనోహర్, హేమలత మహిళలకు వివిధ చట్టలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జాతీయ మహిళా కమిషన్ మెంబర్ %ణతీ%. షేక్ రోఖయ బేగం, స్థానిక ఎం.పి.డి.ఓ. శ్రీనివాసులు, ఓర్వకల్ మండల మహిళా సమాఖ్య గౌరవ సలహాదారులు విజయ భారతి , ఓర్వకల్ సి. డి. పి. ఓ. అనురాధ, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ వెంకట రామి రెడ్డి, ఓర్వకల్ సి. ఐ. చంద్రబాబు నాయుడు, ఎస్.ఐ. సునీల్ కుమార్ తదితరులు పాల్గొనారు.

సూర్య
ఆదివారం 24 నవంబర్, 2024

# ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

**సమాజ అభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపు**

**పుట్టపర్తి :** ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పుట్టపర్తి ఎస్బిఐ రోడ్ లోని ఆర్యవైశ్య ఆధ్వర్యంలో వాసవి సత్రంలో సత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి హాజరైన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పేదలకు అన్నదానం చేయడం ఎంతో గొప్పదన్నారు. మనిషి తన సంపాదనలో కొంత ఆర్థిక సహాయాన్ని సమాజాభివృద్ధికి పంచినప్పుడే జీవితానికి తగిన సార్థకత ఉంటుందన్నారు. ఆర్యవైశ్యులు సేవాగుణంలో ఎంతో ముందు ఉంటారని వారిని ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అంతకు ముందు వాసవి సత్రంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు అక్కడ విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి ఆర్యవైశ్య సంఘం నాయకులు వాసవి సత్ర సముదాయం శ్రీశైలం అన్నదాన సత్ర సముదాయం కమిటీ అధ్యక్షులు దేవికి వెంకటేశ్వర్లు , వాసవి కమిటీ సభ్యులు పోలేపల్లి ప్రవీణ్ ప్రశాంత్ కుమార్ తిరువీధుల జగదీష్ కలవల రామ్ కుమార్ ఓలేటి శంకర్ బాబు సెక్రటరీ దర్శి వాసు పున్నయ్య లు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు శ్రీరామ్ రెడ్డి బొమ్మయ్య ముద్దుపాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.









## 2 నుంచి పాఠశాలల వేళల పైలెట్ ప్రాజెక్టు రద్దు

**అమరావతి :** డిసెంబరు 2 నుంచి పాఠశాలల వేళలు పెంచుతూ ఏర్పాటు చేసిన పైలట్ ప్రాజెక్టును రద్దు చేస్తున్నట్లు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారని పీడీఎఫ్ ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. పాఠశాలల పనివేళల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు శాసనమండలిలో ప్రస్తావించినట్లు తెలిపారు. ఈ మేరకు మంత్రి లోకేష్ స్పందించి రద్దు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు.

# ఓటు వజ్రాయుధం లాంటిది..

**డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్.. కతి జున్ కుప్రా.**

**ధర్మవరం :** ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ పరిపాలన అధికారిని కతిజున్ కుప్రా తెలిపారు ఈ సందర్భంగా పట్టణంలోని రేగాటిపల్లి రోడ్ శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో, కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు అనేది రాష్ట్రంలో మంచి పరిపాలనకు శ్రీకారం చూపుతుందని తెలిపారు. ఓటును సద్వినియోగం చేసుకుంటే అభివృద్ధి కు మార్గదర్శకం సుగమం అవుతుందని తెలిపారు. 2025 జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కూడా ఓటు నమోదు చేసుకోనుటకు అర్హులు అని తెలిపారు. ఓటు యందు ఫారం-6, ఫారం-6 ఏ, ఫారం-7, ఫారంబి8 వాటిపై కూడా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఓటు హక్కు మీ జన్మ హక్కు అని వారు తెలిపారు. యువతరం ఓట్లు ప్రగతికి మెట్లు అని తెలిపారు. అనంతరం ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు పోలింగ్ బూత్ కేంద్రాలు పరిశీలించారు. అక్కడ ఉన్నటువంటి బిఎల్ఓ లకు సూచనలు తీసుకోవలసిన జాగ్రత్తలను వారువివరించారు. ఈ కార్యక్రమంలో ఈ డి టి ఈశ్వరయ్య, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, సిబ్బంది రాజ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ హర్షవర్ధన్, అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# మడకశిర లోఫుట్ బాల్ పోటీలు

**ఆర్డీటీ క్వాలీ ఫైడ్ మ్యాచ్ కు ఎంపికైన మడకశిర జట్టు**

**మడకశిర:**
పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శనివారం ఫుట్ బాల్ పోటీలు జరిగాయి. మడకశిర ఫుట్ బాల్ అసోసియేషన్, ఆర్డీటీ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. అండర్-8, అండర్-10 బాలబాలికల విభాగంలో ఈ పోటీలను నిర్వహించారు. మడకశిర, అగళి, పరిగి తదితర జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. హెూరాహెూరీగా సాగిన ఈ పోటీల్లో మడకశిర జట్టు ఆర్డీటీ క్వాలిఫైడ్ మ్యాచ్ కు అర్హత సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలకు ఫిజికల్ డైరెక్టర్లు నాగభూషణం, ప్రకాష్, బాలాజి,జగదీష్ న్యాయ నిర్ణేతలుగా పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించింది తెలుగుదేశం పార్టీ

**చిలకలూరిపేట నవంబర్ 23సూర్య న్యూస్** టీడీపీ సభ్యత్వ నమోదు ప్రక్రి యను వేగవంతం చేయాలనిమాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు పట్టణం లోని స్థానిక 28వ వార్డులో శనివారం నాడు 2024-26,కు సంబంధించినతెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నెల్లూరి సదాశివరావు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా లు ప్రారంభించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కీర్తిశేషులు అన్న నందమూరి తారక రామారావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లలో పరిపాలన లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడంతో పాటుగా బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారాన్ని కల్పించడంతోపాటు పేదవాడికి కూడు గూడు నీడ కల్పించడం పాటు ఆస్తిలో మహిళలకు సమాన హక్కులు కల్పించడం జరిగిందని కిలో రెండు రూపాయలు పథకాన్ని ఎన్టీఆర్ ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు, ఎంతో చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ కి పట్టుకొమ్మలు నిస్వార్థమైనకార్యకర్తలేనని అటువంటి కార్యకర్తల త్యాగాలను తెలుగుదేశం పార్టీ కీర్తిని ఎన్టీఆర్ తర్వాత జాతీయస్థాయిలో పెట్టిన గొప్ప రాజనీతిజ్ఞుడు మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు,ఆయన బాటలోనే నేడు యువ నాయకుడు లోకేష్ సారథ్యంలో కార్యకర్తల సంక్షేమం కోసం సభ్యత్వ నమోదులో ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ పాలసీని ఏర్పాటు చేయడం జరిగిందని 40 వసంతాలు పూర్తి చేసుకున్న తెలుగుదేశం పార్టీ విశిష్టత ఉందని పార్టీ సభ్యత్వ నమోదు కార్యకర్తలకు భరోసా ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎస్ సుభాని, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ సమద్ ఖాన్, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దు మాల రవి . క్లస్టర్ ఇంచార్జ్ మద్దిబోయిన శివ, కరిముల్లా, గౌసియా, మాజీ కౌన్సిలర్ నూతలపాటి రాంబాబు, కారుమంచి రవీంద్ర, తాడిమల్ల సుందరయ్య, బ్రహ్మ స్వాములు, వార్డులోని ముఖ్య నాయకులు అధ్యక్ష కార్యదర్శులు వివిధ హెూదాల్లోని పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## యువ ఉత్సవ్ కమిటీ తో కలెక్టర్ సమావేశం

**నెల్లూరు నవంబర్ 23 సూర్య న్యూస్** యువ ఉత్సవ్ గురించి జరిగిన వర్చువల్ కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ పాల్గొని జిల్లా అధికారులకు యువ ఉత్సవ్ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు. అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ కి మిల్లెట్స్ , డ్రోన్స్ , ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కి సైన్స్ ఎగ్జిబిషన్ ,అధిక సంఖ్యలో యువత పాల్గొనేలా చూడాలని, హెల్త్ డిపార్ట్మెంట్ కు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, మెప్మా పీడీ కి జుట్ ప్రొడక్ట్స్, డిస్ట్రిక్ స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ తరుపున ఫిట్ ఇండియా స్టాల్ ఏర్పాటు చేయాలని, స్కిల్ డెవలప్మెంట్ తరుపున యువత నైపుణ్యాలను ప్రదర్శించేటట్టు స్టాల్స్ ఏర్పాటు చేయాలని, సంగీత కళాశాల నుంచి భారతీయ నృత్య కళాకారులును పాల్గొనేలా , ఎన్ ఏస్ ఏస్ , ఎన్ సి సి డిపార్ట్మెంట్ లకు అధిక సంఖ్యలో యువత పాల్గొనేలా చర్యలు తీసుకోవాలి అని డి డి, ఐ అండ్ పిఆర్ మీడియా డెస్క్ ఏర్పాటు చేయాలని అలానే వివిధ డిపార్ట్మెంట్ లకు అందరూ పాల్గొని యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఏదైనా సందేహాలు ఉంటే నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డిని సంప్రదించాలని కోరారు.



## కోటిలింగాల రీచ్ లో ముడు డ్రజ్జింగ్ బోర్డ్స్ సీజ్

**రాజమహేంద్రవరం సిటీ నవంబర్ 23సూర్య న్యూస్:** రాజమండ్రి అర్బన్ కోటిలింగాల రీచ్ లో వచ్చిన సమాచారం మేరకు రాత్రి, పగలు తేడా లేకుండా ఉన్న బోట్స్ మాన్ వి



రెవెన్యూ, ఇరిగేషన్, ట్రాన్స్పోర్ట్, అధికారులు సంయుక్తంగా ఆపరేషన్ చేయగా నదీ గర్భంలో గత కొన్ని కొంతకాలంగా అక్రమంగా ఎటువంటి పర్మిషన్ లేకుండా డ్రజ్జింగ్



చేస్తున్న ముడు డ్రజ్జింగ్ బోట్స్ సీజ్ చేయడం జరిగిందని డి టి శ్రీనివాస్ తెలియజేశారు.

## ఏపి టూరిజం పున్నమి రెస్టారెంట్ సందర్శించిన ఏపిటిడిసి చైర్మన్

**కర్నూలు నవంబర్ 23సూర్య న్యూస్** పట్టణం వెంకటరమణ కాలనిలోని ఏపీటీడీసీకి సంబంధించిన హరిత పున్నమి హెూటల్లో లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఏపి టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ సమీక్షించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పున్నమి రెస్టారెంట్ దాదాపు 4 ఎకరాల 30 సెంట్లలో నిర్మించబడిందనీ,80 సెంట్లలో నిల్వ ఉన్న డంప్ యార్డును వీలైనంత త్వరగా తొలిగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే పున్నమి గెస్ట్ హౌస్ లో వున్న 26 గదుల్లో 16 గదుల పునరుద్ధరణ పనులు జరుగుతున్నవని, వీటిని వీలైనంత త్వరగా పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కర్నూలు సమీపంలోని గార్గేయపురం చెరువు నగరవనం దగ్గర బోటింగ్ నిర్వహణ తిరిగి పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని టూరిజం అధికారులను ఆదేశించారు. అనంతరం ఓర్వకల్ రాక్ గార్డెన్ ని సందర్శించారు. పరిసరాలన్నీ పచ్చదనంతో పర్యాటకులను ఆకర్షించే విధంగా ఉండాలని, రూములు నీట్ గా ఉంచాలని, పర్యాటకులతో మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడిన ఉపేక్షించేది లేదని అవకతవకలకు పాల్పడినా నాణ్యతా లోపాలున్నా...పనులను వెంటనే ఆపి థర్డ్ పార్టీ ఎంక్వైరీ చేయించి బిల్లులు నిర్దాక్షిణ్యంగా నిలిపివేస్తామని, ఈ విషయంలో ఎవరు చెప్పినా వినేది లేదని ఖరాఖండిగా చెప్పారు. ఇది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాజెక్టుల కాంట్రాక్టర్లకు వర్తిస్తుందని, అవకతవకలకు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాబోయే రెండు, మూడు నెలల్లో అన్ని యూనిట్లు, అన్ని సెక్టార్లలోని పనులు నాణ్యతతో పూర్తి చేసి ఏపీ టూరిజం వసతుల్ని రాష్ట్రవ్యాప్తంగా పర్యాటకులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పి టిడిసి బోర్డ్ డైరెక్టర్ ముంతాజ్ బేగం, మాధవ నాయుడు,టీడీపీ బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షుడు పి.జి.వెంకటేష్, సుల్తాన్,ఏపిటిడిసిఅధికారులు, స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు.



## కలెక్టర్ కార్యాలయం దగ్గర 26న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**ఓబులదేవర చెరువు :** ఓబులదేవర చెరువు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో కరపత్రాలనువిడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూకేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ దేశంలో. జల జీవన్ మిషన్ పేరుతో తాగునీరు ఇంటింటికి కొల్లాయి లు ఇస్తామన్న పేరుతో. నీటి మీటర్లు బిగించి తాగునీటిని ప్రైవేట్ పరం చేయాలన్న కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం దీనిని వ్యతిరేకించడం లేదు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా సిపియుడబ్ల్యూఎస్ శ్రీరాంరెడ్డి సత్యసాయి. వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికులు శాశ్వత స్వభావం కలిగిన ఈ పనిలో పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలి. కార్మిక సంక్షేమ చట్టాలైన పిఎఫ్. ఈఎస్ఐ. బోనస్ అమలు చేయాలి. దుర్మార్గమైన నాలుగు లేబర్ . కోడ్లను వెంటనే రద్దు చేయాలి. భవన నిర్మాణం హమాలీ ఆటో రవాణా రంగం తదితర అసంఘటిత. కార్మికులకు సమగ్ర సామాజిక సంక్షేమం అమలు చేయాలి. ఉపాధి హామీ పని దినాలు 200లకు పెంచి రోజు వేతనం 600లకు పెంచాలి పట్టణ ప్రాంతాల్లోని ఉపాధి హామీ చట్టం అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు. జిల్లా కార్యదర్శి. లక్ష్మీనారాయణ.. ట్రాన్స్పోర్ట్ జిల్లా కార్యదర్శి. పెడబల్లిబాబా. మండల నాయకులు. రమణ. శ్రీరాములు. కుళ్లాయప్ప. రామారావు. శ్రీనివాసులు. వేణు. శివ. అంజి. భాష. తదితరులు పాల్గొన్నారు

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తోనే పేదల ఆరోగ్యానికి భరోసా

**చెక్కులను బాధితులకు స్వయంగా అందచేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**

**తూర్పుగోదావరి /రాజానగరం నవంబర్ 23 సూర్య న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల బాధితులకు వైద్య సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సుమారు రూ.30 లక్షల విలువైన %జవీ=ఖీ% చెక్కుల పత్రాలను ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కార్యాలయంలో శనివారం ఉదయం బత్తుల వెంకటలక్ష్మి స్వయంగా బాధిత కుటుంబ సభ్యులకు అందచేశారు. సీతానగరం మండలానికి చెందిన పలువురుకి %జవీ=ఖీ% చెక్కులను అందజేశారు. రాపాక గ్రామానికి చెందిన ఎర్రగోగుల భూలక్ష్మి కి రూ.65537/- సింగవరం గ్రామానికి చెందిన గద్దె అభి కి రూ.126248/- రఘుదేవపురం గ్రామానికి చెందిన గాడి విమల కి రూ.51309/- మునికూడలి గ్రామానికి చెందిన పొలిమాటి సునీల్ కి రూ.44378/-రఘుదేవపురం గ్రామానికి చెందిన తాడి పైడమ్మ కి రూ.61048/- మిర్తిపాడు గ్రామానికి చెందిన పొలమూరి చిన్న లంకయ్య కి రూ.25000/- ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన అత్తి రామలక్ష్మి గారికి రూ.62038/- ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరా మకృష్ణ మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని పేదల వైద్యానికి అయ్యే ఖర్చులో అత్యధిక భాగాన్ని అందచేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యాన్ని అందచేయడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చులను తిరిగి వారికి అందచేస్తున్నారని, ఇంకా కొందరికి వైద్యం చేయించుకోవడానికి తక్షణం నిదులు లేని వారికి ఎల్.ఒ.సి. ద్వారా అందచేస్తున్నారని తెలిపారు. వైద్య ఖర్చులకు అయ్యే వ్యయం పేదలకు భారం కాకూడదనేది తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. గత ఐదు సంవత్సరాల వైఎస్సార్సీపీ పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధిని పట్టించుకోలేదన్నారు. గత ప్రభుత్వ హయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు కూడా అంతంత మాత్రంగానే ఉండేవని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యసేవలు అందేలా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం పొందిన కుటుంబాలు త్వరగా కోలుకుని సాధారణ జీవితాన్ని పొందాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అభిలా షించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్వోసీ పత్రాన్ని అందుకున్న కుటుంబసభ్యులు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగు దేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

